జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 269 | హైదరాబాద్, జులై 19 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# పార్లమెంటు సమావేశాలకు సర్వం సిద్ధం

## పార్లమెంటులో అర్ధవంతమైన చర్చలకు సిద్ధమన్న ప్రధాని
## నేటి నుండి పార్లమెంటు సమావేశాలు



న్యూఢిల్లీ,జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంటులో లేవనెత్తే ప్రతి అంశంపైనా అర్థవంతమైన చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అఖిల పక్ష సమావేశంలో స్పష్టం చేశారు. సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని పార్టీలతో అఖిల పక్ష సమావేశాన్ని ప్రధాని మోదీ ఆదివారంనాడు ఏర్పాటు చేశారు. 33 పార్టీలకు చెందిన 40 మందికి పైగా నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశం వివరాలను మీడియాకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. పార్లమెంటులో ఆరోగ్యకరమైన, అర్ధవంతమైన చర్చలు జరుపుదామని, పార్లమెంటరీ నియమ నిబంధనలకు అనుగుణంగా సభలో ప్రస్తావించే ప్రతి అంశంపైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశంలో ప్రధాని మోదీ పేర్కొన్నట్టు చెప్పారు. ఏయే అంశాలు చర్చించాలనే విషయమై సమావేశంలో పాల్గొన్న నేతలు సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. విపక్ష పార్టీల నుంచి హాజరైన నేతలు సహా ప్రతి ఒక్కరు సూచనలు తమకెంతో విలువైనవని సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని పేర్కొన్నట్టు చెప్పారు.

ప్రధాని అధ్యక్షత వహించిన అఖిలపక్ష సమావేశంలో ప్రహ్లాద్ జోషి, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పీయూష్ గోయల్, మల్లికార్జున ఖర్గే, అధీర్ రంజన్ చౌదరి, టీఎంసీ నేత డెరిక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ (డీఎంకే), రామ్ గోపాల్ యాదవ్ (ఎస్‌పీ), సతీష్ మిశ్రా (బీఎస్‌పీ), అప్నాదళ్ నేత అనుప్రియ పటేల్, ఎల్‌జేపీ నేత పశుపతి పరస్ తదితరులు పాల్గొన్నారు.

అస్త్రశస్త్రాలతో సిద్ధం..

కాగా, సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో వివిధ అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు, ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. కరోనా, రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవకతవకలు, చైనాతో పరిస్థితులు, దేశంలో నిరుద్యోగం, ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలపై కేంద్ర సర్కారుని ప్రశ్నించాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. సాగుచట్టాల పై రైతుల ఉద్యమం, కరోనా పరిస్థితులు, నిరుద్యోగం వంటి అంశాలు ఈ సమావేశాల్లో కీలకం కానున్నాయి. అలాగే, పెట్రో ఉత్పత్తుల ధరలపై ప్రతిపక్షాలు గట్టిగా నిలదీసే అవకాశం ఉంది. లోక్ సభలో 17 బిల్లులను ప్రవేశ పెట్టేందుకు, 5 బిల్లులకు ఆమోదంపజేసుకునేందుకు, ఇదే సంఖ్యలో రాజ్య సభలో బిల్లులు ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.



# దళిత బంధు కు శ్రీకారం

### తెలంగాణలో మరో కొత్త పథకం
### హుజురాబాద్ నుంచి ప్రారంభించనున్నా సియం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మరో కొత్త పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ సాధికారత పథకానికి 'తెలంగాణ దళిత బంధు' పేరును ముఖ్యమంత్రి కేసీఆర్ ఖరారు చేశారు. రాష్ట్రంలో దళితుల సమగ్ర అభివృద్ధి కోసం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా ఒక నియోజకవర్గంలో ఈ పథకం అమలు చేయనున్నారు.తెలంగాణ ఉద్యమానికి నాందిగా నిర్వహించిన సింహగర్జన సభ మొదలుకొని, తాను ఎంతగానో అభిమానించిన రైతు బీమా పథకం వరకు కరీంనగర్ జిల్లా నుంచే అనేక పథకాలను సీఎంప్రారంభించారు. అదే ఆనవాయితీని.. అదే సెంటిమెంట్‌ని కొనసాగిస్తూ 'తెలంగాణ దళిత బంధు' పథకాన్ని కూడా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ నియోజకవర్గం నుంచే ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. ప్రారంభోత్సవ తేదీని త్వరలోనే సీఎం కేసీఆర్ ప్రకటించనున్నారు.

# పార్టీ గుర్తు అదే.. మనుషులే మారుతారేమో..?

## – ఈటల జెమున

(ఈటలరాజెందర్ సతీమణి జెమున చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. ఆమె చేసిన కామెంట్స్‌తో హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఈటల రాజెందర్ కు బదులుగా ఆయన సతీమణి పోటీకి దిగుతారు అన్న ప్రశ్నకు బలంచేకూరుతుంది.)



హుజూరాబాద్, జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: హుజూరాబాద్ ఉప ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ విడుదల కాలేదు. కానీ అన్ని పార్టీలు మాత్రం ఇప్పటికే హుజూరాబాద్‌పై ఫోకస్ పెట్టాయి. బీజేపీలో ఈటల రాజేందర్ చేరికతో ఆయన బీజేపీ తరపున హుజూరాబాద్‌లో పోటీకి సిద్ధమవుతున్నారు. దీంతో ఈటలతో పాటు ఆయన సతీమణి, అనుచరులు , అభిమానులు పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఈ క్రమంలో ప్రచారంలో ఉన్న ఈటెల సతీమణి జెమున ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పోటీలో నేను ఉన్నా ఈటెల రాజేందర్ ఉన్నా ఒకటే' అన్నారు. ఈటల జమునా . ఈటేల రాజెందర్ తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పుడు కూడా ఆయన వెంట ఉండి ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపారు. కాబట్టి ఎవరికీ ఛాన్స్ వస్తే వాళ్ళం పోటీలో ఉంటామన్నారు. పార్టీ గుర్తు ఒక్కటే ఉంటుంది.. మనుషులు మాత్రం మారుతారేమో అంటూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని బుడగజంగాల కాలనీ, కాకతీయ కాలనీలో ప్రచారం సందర్భంగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జెమున ఈ వ్యాఖ్యలు చేశారు.

# పోటీ పరీక్షలను ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలి : మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అన్నిరకాల పోటీ పరీక్షలను తెలుగు, ఇతర ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌కు ఇవాళ ఆయన లేఖ రాశారు. "కేంద్ర సర్వీసులు, ఇతర శాఖలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తమ ఉద్యోగాల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తోపాటు ఇతర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు నిర్వహించే పోటీ పరీక్షలకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీ పడుతున్నారు.

ఈ పరీక్షలను కేవలం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లోనే నిర్వహిస్తున్న కారణంగా ప్రాంతీయ భాషల్లో చదివిన ఉద్యోగార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని సీఎం కేసీఆర్ గతంలో ప్రధాన మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కేంద్ర మంత్రివర్గం జాతీయ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఏర్పాటు చేసి జాతీయ (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# “ఉద్యోగాలు ఇవ్వకపోతే తిరుగుబాటే “: డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్”




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా ద్వితీయ మహాసభలను ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ మాట్లాడుతూ 2014లో 5, 61 శాతం ఉన్న నిరుద్యోగ రేటు, ప్రస్తుతం దేశంలోని మోడీ ప్రభుత్వ పాలనలో 37, 7 శాతం గా పెరిగిందన్నారు. అందులో 24 సంవత్సరాల లోపు వారు, 37 శాతం ఉండడం సిగ్గుచేటన్నారు. ప్రధాని మోడీ ఎన్నికల హామీలో ప్రకటించిన ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏది అని ప్రశ్నించారు. రాష్ట్రములో టిఎస్ పి ఎస్ సి, కి ఓ టి ఆర్ ద్వారానే 24, 82, 888, మంది దరఖాస్తు చేసుకోగా ఉద్యోగాలు పొందింది మాత్రం 31,052 అని, దీని ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారో గ్రహించాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ రేటు 2014 లో 7.3 శాతం గా ఉండగా,నేడు 31.3 శాతంగా పెరిగిందని ఇది యువతను మోసం చేసే దొంగల పాలన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తా అన్న సీఎం కేసీఆర్ నేడు ఉన్న ఉద్యోగాలను తీసివేసే పని కట్టుకున్నారన్నారు. ఉద్యోగాల్లో సాక్షరభారత్ కోఆర్డినేటర్ల ఉద్యోగాలు 21,200, ఫీల్డ్ అసిస్టెంట్లు 76501, మిషన్ భగీరథ 709, అగ్రికల్చర్ 315, విద్యా వాలంటరీలు 16400, స్టాఫ్ నర్సులు,1640, పంచాయతీ కార్యదర్శులు 2000, ఇలా వివిధ శాఖల లోని మొత్తం 52, 515 మంది ఉద్యోగాలు తీసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ ఉపాధి కల్పన చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసేల కార్తీక్, ఉపాధ్యక్షులు బొర్కుటే శ్యామ్ రావు, దుర్గం పవన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలను ప్రాంతీయ భాషల్లోనూ నిర్వహించాలి : మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్షలను 12 ప్రాంతీయ భాషల్లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. కానీ క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఆలస్యం జరుగుతున్నది.
తాజాగా సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ ద్వారా కానిస్టేబుల్ నియామకాలు, ఎన్ఐఏ, ఎస్ఎస్ఎఫ్, అస్సాం రైఫిల్ మెన్ ఉద్యోగాల భర్తీకి విడుదల చేసిన నోటిఫికేషన్లలో కేవలం హిందీ, ఇంగ్లిష్‌లో మాత్రమే పరీక్ష రాసేలా నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధన కారణంగా హిందీయేతర రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రాంతీయ భాషల్లో జాతీయస్థాయి పోటీ పరీక్షలు రాయలేని వారు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంతోపాటు జాతీయస్థాయిలో ప్రభుత్వ అనుబంధ శాఖలు, ఇతర రిక్రూట్‌మెంట్ బోర్డులు ప్రాంతీయ భాషల్లోనూ ఉద్యోగార్థులు పరీక్ష రాసేలా అవకాశం కల్పించాలి.ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న కేబినెట్ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలి” అని కేంద్ర మంత్రిని కేటీఆర్ కోరారు. అన్ని ప్రాంతీయ భాషల్లో పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించేంత వరకు తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్లను నిలిపివేయాలని కోరారు. ప్రాంతీయ భాషల్లో పరీక్ష రాసే అవకాశాన్ని కల్పిస్తే అన్ని రాష్ట్రాల యువతకు సమాన అవకాశాలు దక్కుతాయని కేటీఆర్ లేఖలో అభిప్రాయపడ్డారు.

## రెట్టింపైన నేషనల్ హైవేలు...

న్యూఢిల్లీ, జూలై 17,:పదేళ్లలో నేషనల్ హైవే (ఎన్‌హెచ్)ల పొడవు డబుల్ అయ్యింది. ముఖ్యంగా వెడల్పు ఎక్కువగా ఉండే నాలుగు లేదా అంతకంటే ఎక్కువ లేన్లు ఉన్న హైవేల నిర్మాణం ఊపందుకుంది. 2018?21 మధ్య ఈ సెగ్మెంట్‌లో 9 వేల కి.మీల నిర్మాణం జరగడమే దీనికి నిదర్శనం. మరిన్ని రోడ్డు ప్రాజెక్టులు ఇంకా కన్‌స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. తాజాగా నార్త్ ఈస్టర్న్ రాష్ట్రాలలో హైవేలను నిర్మించడానికి 16 కొత్త ప్రాజెక్ట్‌లకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం శంకుస్థాపన చేశారు. వీటి కోసం రూ. 4,148 కోట్లను ఖర్చు చేయనున్నారు. గత కొన్నేళ్ల నుంచి రెండు లేన్ల కంటే తక్కువగా ఉన్న హైవేల విస్తరణ తగ్గింది. దీన్ని బట్టి ప్రభుత్వం వెడల్పు ఎక్కువగా ఉండే హైవేలపై ఫుల్ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. అఫీషియల్ డేటా ప్రకారం, ఈ ఏడాది మే 31 నాటికి దేశంలో సింగిల్ లేన్ హైవేల పొడవు 29,693 కి.మీ.లుగా ఉంది. దేశంలోని మొత్తం హైవేల పొడవు 1.39 లక్షల కోట్ల కిమీలు కాగా, ఇందులో సింగిల్ లేన్‌ల వాటా 21శాతంగా ఉంది. అదే 2018 నాటికి మొత్తం హైవేల పొడవులో సింగిల్ లేన్‌ల వాటా 29 శాతంగా ఉంది. హైవేస్ మినిస్ట్రీ డేటా ప్రకారం, గత కొన్నేళ్లలో రెండు లేదా రెండున్నర లేన్‌ల హైవేల పొడవు పెరుగుతోంది. వీటి కంటే ముఖ్యంగా నాలుగు లేన్‌లు ఉన్న హైవేల పొడవు ఎక్కువగా పెరిగింది. 2011?15 మధ్య నాలుగు లేదా అంతకంటే ఎక్కువ లేన్‌లు ఉన్న హైవేల పొడవు ఏడాదికి సగటున 800 కి.మీలు మాత్రమే పెరిగేది. కానీ, 2015?18 మధ్య ఏడాదికి సగటున 2,233 కి.మీ లు పెరిగింది. 2018?21 మధ్య చూస్తే ఏడాదికి సగటున 3,000 వరకు విస్తరించింది. ‘వెడల్పు ఎక్కువగా ఉన్న హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు, ఎకనామిక్ కారిడార్లపై ప్రభుత్వం ఫోకస్ పెంచింది. 2024 నాటికి ఈ కేటగిరీలలో రోడ్ల విస్తీర్ణం మరింత పెరగడం చూస్తాం’ అని హైవే మినిస్ట్రీ పేర్కొంది. దేశంలోనే మొదటి కమర్షియల్ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) ఫిల్లింగ్ స్టేషన్‌ను నాగపూర్‌లో నితిన్ గడ్కరీ ప్రారంభించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండడంతో ప్రజల్లో కోపం పెరుగుతోందని, ఆల్టర్నేటివ్ ఫ్యూయల్స్ వాడకం పెరగాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఎల్ఎన్‌జీ, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) , ఇథనాల్ బ్లెండింగ్ వంటి ఆల్టర్నేటివ్ ఫ్యూయల్స్ వాడకాన్ని పెంచాలని చూస్తోంది. దీంతో పెట్రోల్, డీజిల్ దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుందని భావిస్తోంది. ఇథనాల్‌ను వాడితే లీటర్‌పై కనీసం రూ.20 అయినా సేవ్ చేసుకోవచ్చని గడ్కరీ పేర్కొన్నారు. కానీ, పెట్రోల్‌తో పోలిస్తే ఇథనాల్ నుంచి ఎనర్జీ తక్కువగా రిలీజ్ అవుతుంది. వివిధ రకాల ఫ్యూయల్స్‌కూ పనిచేసేటట్టు ఇంజిన్లను కంపెనీలు తీసుకొచ్చేలా ఓ పాలసీని తీసుకొస్తామని గడ్కరీ పేర్కొన్నారు. ఇటువంటి ఇంజిన్‌లు కేవలం ఒకటి కంటే ఎక్కువ ఫ్యూయల్స్‌పైనా, వివిధ ఫ్యూయల్స్ మిక్సర్స్ పై కూడా పనిచేస్తాయి. ఇథనాల్, మిథనాల్, బయో సీఎన్‌జీ వంటివి పెట్రోల్, డీజిల్‌కు గట్టి పోటీ ఇస్తాయని, అప్పుడు పెట్రోలియం ధరలు ఆటోమెటిక్‌గా దిగొస్తాయని తెలిపారు. ఎల్ఎన్‌జీకి మారడం వల్ల ఆర్థిక వ్యవస్థకు లాభం చేకూరుతుందని తెలిపారు. ‘ఒక డీజిల్ ఇంజిన్‌ను ఎల్ఎన్‌జీకి మార్చడానికి సగటున రూ. 10 లక్షలు ఖర్చవుతుంది. ఒక ట్రక్ ఏడాదికి సగటున 98 వేల కి.మీలు తిరుగుతుంది. ఎల్ఎన్‌జీకి మారడం వలన ఫ్యూయల్‌పై ఖర్చులు 9?10 నెలల్లోనే రూ. 11 లక్షల వరకు మిగులుతాయి’ అని గడ్కరీ లెక్కించారు. పెట్రోలియం, నేచురల్ గ్యాస్ సెక్టార్లను ప్రైవేటైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఇప్పటికే గవర్నమెంట్ ఎనర్జీ సెక్టార్లలో ప్రైవేట్ పార్టిసిపేషన్‌ను పెంచుతోందని తెలిపారు. బల్క్‌లో పెట్రోల్, డీజిల్‌ను మార్కెటింగ్ చేసుకోవడానికి పెట్రోలియం మినిస్ట్రీ గైడ్‌లైన్స్‌ను సులభం చేసింది. పెట్రోలియం మార్కెటింగ్‌లో ప్రైవేట్ సెక్టార్ పార్టిసిపేషన్ పెరుగుతోంది. ‘ప్రభుత్వ కంపెనీలతో పాటు, ప్రైవేట్ కంపెనీలనూ కూడా ఆహ్వానిస్తున్నాం. ఎల్ఎన్‌జీని ఎవరైనా దిగుమతి చేసుకోవచ్చు’ అని తెలిపారు. ‘మనం రూ. 8 లక్షల కోట్ల విలువైన పెట్రోలియం ప్రొడక్ట్‌లను దిగుమతి చేసుకుంటున్నాం. దిగుమతులు తగ్గి, ఎగుమతులు పెరగాలని కోరుకుంటున్నాను’ అని పేర్కొన్నారు.

## మనీ రామ్ సింగ్ ను ఘనంగా సన్మానించిన తెదేపా నాయకులు



బెల్లంపల్లి , జూలై 18 , ప్రజా పాలన ప్రతినిధి :రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మనీ రామ్ సింగ్ ను ఘనంగా సన్మానించిన బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు.తెలుగుదేశం పార్టీ కి ఎన్నో సేవలు అందిస్తున్న బెల్లంపల్లి పట్టనానికి చెందిన మణి రామ్ సింగును రాష్ట్ర తెలుగునాడు ట్రేడ్ యూనియన్( టి ఎన్ టి యు సి) ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బెల్లంపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర తేదేపా నాయకులు మేడి పున్నం చందర్, రాజకుమార్ పాండేలు, సన్మానమ్ అనంతరం వారు మాట్లాడుతూ మణి రామ్ సింగ్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి, తీసుకుపోయి సింగరేణి కార్మికుల సమస్యల సాధనకు రాజీలేని పోరాటం చేసిన మని రాంసింగ్ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ పాండే, మేడి పున్నం చందర్, టి, మనీ రామ్ సింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గద్దల నారాయణ రీజన్ వైస్ ప్రెసిడెంట్, అమానుల్లాఖాన్ టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు, ఆర్ గంగాధర్ గౌడ్, వెంబడి రాములు, వెంకటేష్, బూకూర్, శ్రీనివాస్, సిహెచ్, రమేష్, బొల్లు మల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన గురుకుల ప్రవేశ పరీక్ష



బెల్లంపల్లి జూలై 18 ప్రజా పాలన ప్రతినిధి: ఐదవ తరగతి లో చేరడానికి ఆదివారం నాడు నిర్వహించిన ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా జరిగినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సంస్థ ఏ ఆర్ సి ఓ మహేశ్వర రావు తెలిపారు.ఆదివారం నాడు పరీక్ష నిర్వహణ కు ప్రత్యేక అధికారిగా పరిశీలనకు వచ్చినా సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి, కాసిపేట, మండలాల్లోని ని వివిధ పరీక్ష కేంద్రాలలో జరిగిన ప్రవేశ పరీక్షలో 300 మందికి గాను 250 మంది విద్యార్థులు హాజరయ్యారనీ, కోవిడ్ నిబంధనల ప్రకారం రూముకు 20 మంది విద్యార్థులచొప్పున కేటాయించి పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ ఆయన తెలిపారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసుల మరియు వైద్య సిబ్బందినీ కూడా సమకూర్చామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసి సజావుగా పరీక్షలు జరిగేటట్లు ఏర్పాటు చేసి సహకరించిన కాసిపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూటూ రి సంతోష్ కుమార్ ను సిబ్బంది నీ ఆయన అభినందించారు.

కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ టెస్ట్

ఆదివారం రోజున కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ టెస్ట్ ఇక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కాశీ పేట యందు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగింది ఈ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 300 మంది విద్యార్థులు కేటాయించగా 250 మంది విద్యార్థులు హాజరయ్యారు ఒక బెంచీ కి ఒక విద్యార్థి చొప్పున రూమ్ కు 20 మందిని కేటాయించడం జరిగింది కోవిడ్ – 19 నిబంధనలు పాటిస్తూ ప్రతి విద్యార్థిని సానిటేషన్ తో పాటు చేతులు శుభ్రపరిచి విద్యార్థి యొక్క థర్మల్ స్క్రీనింగ్ క్లీనింగ్ చేసిన తర్వాత పరీక్షహాల్లోకి పంపించ బడింది ప్రతి రూమ్ కు త్రాగడానికి మంచినీళ్లు ఏర్పాటు చేయడం జరిగింది తాళ్ల గురజాల నుంచి పిహెచ్సి నుంచి నలుగురు స్టాఫ్ నర్స్ లో వచ్చే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి ప్రతి విద్యార్థికి ఎలాంటి ఆరోగ్య సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ సిబ్బంది వచ్చి పరీక్ష చివరివరకు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ పరీక్షా పర్యవేక్షణ అధికారిగా హైదరాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సంస్థ ఏ ఆర్ సి ఓ మహేశ్వర రావు గారు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ప్రిన్సిపాల్ శ్రీ పూటూరి సంతోష్ కుమార్ గారు మరియు కళాశాల సిబ్బందిని అభినందించారు

# నెమ్మదించిన వ్యాక్సిన్

న్యూఢిల్లీ, జూలై 17, :దేశంలో కరోనా ప్రభావం ఇంకా కొనసాగుతున్నప్పటికీ దానికి అనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కరోనా నుంచి ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రస్తుతం ఉన్న ఏకైక మార్గం టీకాలు వేయడం. అయితే, ప్రభుత్వానికి టీకాలు వేయడంలో మెరుగైన ప్రణాళిక లేకపోవడంతో వ్యాక్సినేషన్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతున్నదని తెలుస్తోంది మరీ ముఖ్యంగా వ్యాక్సినేషన్‌కు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన జూన్ 21 నుంచి వ్యాక్సినేషన్ ప్రక్రియ నెమ్మదించిందనీ, రోజువారీ ఇనాక్యులేషన్ తగ్గిందని అధికారిక డేటా చూపిస్తోంది. కోవిన్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. జూన్ 21–27 వరకు వారంలో సగటున 61.14 లక్షల మోతాదుల టీకాలు వేశారు. అదే జూన్ 28–జులై 4 వారంలో ప్రతిరోజూ 41.92 లక్షల మోతాదులనే అందించారు. ఇక జులై 5–11 వారంలో రోజువారీ సగటు వ్యాక్సిన్ మోతాదుల సంఖ్య 34.32 లక్షలకు పడిపోయింది. వివిధ రాష్ట్రాల విషయానికి వస్తే మిశ్రమ ధోరణి కనిపించింది. హర్యానా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు జూన్ 21–27 వారంలో సగటు రోజువారీ వ్యాక్సినేషన్లలో తగ్గుదలను కనబర్చాయి. అయితే, కేరళ, అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానగర్ హవేలీ, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో వ్యాక్సినేషన్ రోజువారి సగటు మిశ్రమంగా ఉంది. ఇటీవల కరోనా కరోనా కేసులు పెరిగిన అసోం, త్రిపురల్లోనూ వ్యాక్సినేషన్ రోజువారి సగటు తగ్గింది.కాగా, వ్యాక్సినేషన్ ప్రక్రియ నెమ్మదించడానికి ప్రధానంగా సరైన ప్రణాళికను ప్రభుత్వం అమలు చేయకపోవడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు టీకాల కొరత సైతం వేధిస్తున్నదని తెలిపారు. తాజాగా ఢిల్లీ ఆరోగ్య మంత్రి సత్యేంద్రజైన్ మాట్లాడుతూ.. టీకాల కొరత కారణంగా రాష్ట్రంలో పలు వ్యాక్సినేషన్ కేంద్రాలు మూతపడనున్నాయని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లోనూ ఈ పరిస్థితి ఉంది. కేంద్ర ఆరోగ్య శాఖ సోమవారం రాష్ట్రాలు, యూటీల వద్ద ఇప్పటికీ 1.54 కోట్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు ఉన్నాయని తెలిపింది. కానీ, కేసులు అధికంగా నమోదవుతున్న రాజస్థాన్, బెంగాల్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు వ్యాక్సిన్ మోతాదుల అవసరాన్ని పెంచాయి. లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరగా టీకాలు వేయడానికి తమకు నెలకు మూడు కోట్ల టీకాలు అవసరం అవుతాయని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వ్యాక్సిన్ కొరతతో రాజస్థాన్‌లోని 25 జిల్లాలో సోమవారం వ్యాక్సినేషన్ ప్రక్రియ నిలిచిపోయింది.తాము జులై నెలకు 1.5కోట్ల టీకాలు కోరగా, కేంద్రం 65 లక్షలే కేటాయించిందని రాజస్థాన్ ఆరోగ్య శాఖ పేర్కొంది. బెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలోనూ ఇదే పరిస్థితి ఉంది. గుజరాత్ మాత్రం తమకు తగినంతగా టీకా మోతాదులు అందాయని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో త్వరలోనే థర్డ్‌వేవ్ అంచనాల నేపథ్యంలో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

## టిఆర్ఎస్, ఎంఐఎం కు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక



జన్నారం జులై 18 ప్రజా పాలన ప్రతినిధి :మండలంలోని పలు గ్రామాలకు చెందిన టిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు, మండల కేంద్రంలో గల పిఆర్టియు భవన్లో ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక మైన కార్యక్రమంలో క ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మీద విసుగుచెంది నిరుద్యోగులు యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు అన్నాడు., పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మధుయాష్కిగౌడ్ ఆధ్వర్యంలో 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని జ్యోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముజాఫర్ అలీ సోహెల్ అజ్మత్ నవీన్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రికి జిల్లాల పర్యటనలు అభినందనీయం: కొలిపాక శ్రీనివాస్


కొలిపాక శ్రీనివాస్

బెల్లంపల్లి జులై 18 ప్రజా పాలన ప్రతి ప్రతినిధి: ఆగస్టు ఒకటి నుండి జిల్లా పర్యటనలు చేపట్టి స్థానిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ అనడం అభినందనీయమని బెల్లంపల్లి అఖిలపక్షం ప్రచార కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాల పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణ పర్యటనకు సియం రావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేఖ రాయడం జరిగిందని తెలిపారు., మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు కెమికల్ ప్రాంతంలోని మెడికల్ కళాశాల భవనాలను పర్యవేక్షించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో వంద పడకల అప్ గ్రేడ్ కు శంకుస్థాపన చేయాలని, వివిధ కారణాలతో ఆగిపోయిన బస్సు డిపో నిర్మాణం, ఇంకా పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణంలోని 34 వార్డు లో ప్రతి ఒక్కరికి పట్టా సర్టిఫికెట్లను అందజేయాలని ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్ కు పంపిన వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు.

## నాట్య కళాకారుల ప్రతిభ అభినందనీయం

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, జూలై 18, ప్రజాపాలన :వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య కళా ప్రదర్శనలో 33 మంది కళాకారులు అత్యున్నత ప్రతిభతో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ భారతి హొళికెరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో గల మైత్రి యోగా కేంద్రంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం పొందిన కళాకారులకు ధృవీకరణ పత్రాలు అందజేసే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని 64 కళలలో నాట్య కళకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ముఖ్యమంత్రి మహిళలకు కూచిపూడి, భరతనాట్యం ద్వారా స్త్రీల సమస్యలకు సంబంధించిన ఆరోగ్యానికి సరైన వ్యాయామం లభిస్తుందని అన్నారు., మహిళల్లో ఈ కళలో ప్రోత్సహిస్తూ చిదానంద కుమారి, డా? సమరం సుకుమార్, సి.ఎన్.ఎన్.ఈ. హెచ్.ఎ. ఫౌండేషన్ ప్రతినిధి కె.వి. ప్రతాప్ లు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం కళాకారులకు వండర్ బుక్ ఆఫ్ రికార్స్ సంబంధిత ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు చేసిన కళా ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో 33 మంది కళాకారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మాయ మాటలు చెప్పారు: బండి సంజయ్



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వానికి ఎయిమ్స్ ఏర్పాటు విషయంలో చిత్తశుద్ధి లేదని బీజేపీ నేత బండి సంజయ్ తప్పుబట్టారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎయిమ్స్ ఆస్పత్రికి తెలంగాణ ప్రభుత్వం సహాయం చేయడంలేదని విమర్శించారు. భవనం మాత్రమే ఇచ్చారని ల్యాండ్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదని తెలిపారు. సీఎం కేసీఆర్ జిల్లాకొక్క సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తానని మాయ మాటలు చెప్పారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# గ్రామీణ బాలికల్లో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించడమే లక్ష్యం: సీతా రంజిత్ రెడ్డి



వికారాబాద్ 18 జూలై ప్రజాపాలన బ్యూరో :కరోనా మహమ్మారి విజృంభించనున్న ప్రస్తుత తరుణంలో పాఠశాలలు కొనసాగడం గగనమైందని సీతా రంజిత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తరగతులు కూడా ఆన్ లైన్ నిర్వహిస్తూ వుండటంతో బాలికలు ఎటు వెళ్లకుండా ఇంట్లోనే వుంటూ స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు,ఇతర వ్యాపకాల్లో గడుపుతున్నారని పేర్కొన్నారు. పల్లెల అభివృద్ధిలో తెలంగాణ ఆడబిడ్డలు ప్రధాన పాత్ర వహిస్తారని గ్రహించిన చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి సీతారంజిత్ రెడ్డి సహకారంతో బాలికల్లో పాఠశాల స్థాయి నుండే వారిలో నైపుణ్య వికాసానికి(స్కిల్ డెవలప్ మెంట్) ఉపయోగపడే స్పోకెన్ ఇంగ్లీష్ పై జూమ్ అప్ ద్వారా ఆన్ లైన్ తరగతులు నిర్వహించడానికి ఎఫ్ఎల్ వో(ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్) సంస్థ ముందుకొచ్చిందని చెప్పారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలిక వికాస గురుకుల విద్యార్థులకు ఈ నెల 13 నుండి18వ తేదీ వరకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ చేపట్టారు. పరిగి,కుల్కచర్ల ,గండేడ్, దోమ గురుకులాల పాఠశాలల ప్రిన్సిపాల్ ల పర్యవేక్షణలో నిర్వహించారు. ఐదు రోజుల పాటు చేపట్టిన ఈ వర్కుషాప్ లో దాదాపు 150 మందికి పైగా విద్యార్థినులు, టీచర్లు కూడా పాల్గొన్నారు. ఇంగ్లీష్ బాషపై దాదాపు 20 సంవత్సరాల అనుభవం కలిగిన ఎక్స్ పర్ట్స్ చేత వర్క్ షాప్స్ నిర్వహించినట్లు ఫిక్కీ ఛైర్ పర్సన్ ఉమా చిగురుపాటి తెలిపారు. అలాగే నాలుగు మండలాలకు చెందిన ప్రిన్సిపాల్ లు దేవి, సబియా సుల్తానా, మంగమ్మ,లక్ష్మీ బాయిల నేతృత్వంలో ఈ వర్క్ షాప్స్ జరిగాయని విద్యార్థులు,వారి తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వచ్చినట్లు సీతా రంజీత్ రెడ్డి పేర్కొన్నారు.

కేవలం అకాడమిక్ తరగతులే కాకుండా. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వారి ఆలోచనలు పంచుకునేందుకు ఈ వర్క్ షావ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తాను భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం అయితే ప్రతి ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇలాంటి తరగతులు నిర్వహిస్తామన్నారు.



## హెల్త్ సెంటర్ కోసం సామాగ్రి అందజేత

రంగా రెడ్డి జులై 18 ప్రజాపాలన. ప్రతినిధి :రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం యాచారం మండలం.పరిదిలోని చింతపట్లలో ఆదివారం బెలదే ధనలక్ష్మి ఫౌండేషన్ బెలదే మల్లయ్య జ్ఞాపకార్థం మల్లయ్య కుమారులు రాంమోహన్, పిఆర్టియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ గుప్త, రాజశేఖర్, విజయభాస్కర్ ఆద్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర నిర్వాహణకై దాదాపు రూ. 75వేల వ్యయంతో కూడిన ఆసుపత్రి సామగ్రిని ఆసుపత్రి నిర్వాహకులకు అందజేసారు. సామాగ్రితోపాటు హెల్త్ సెంటర్ కు రంగులు వేయించడంతోపాటు కరెంటు మరమ్మతులు చేయించారు. ఫౌండేషన్ నిర్వాహాకులు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసమై వివిధ సందర్భాల్లో తమ వంతు చేయూతగా సహాయ సహకారాలు అందజేశామని వారు గుర్తు చేసారు. గ్రామభివృద్దిలోతమ వంతు చేయూతగా ముమ్ముందు మరింత సహకారం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి సరితపాండురంగారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, మన ఊరు మన బడి స్తాపకులు ఎండి. సాబేర్, మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, సిస్టర్ సువర్ణ, ఆశా వర్కర్లు రమాదేవి, మంజుల, రంగారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల నిరుద్యోగ దీక్షకు తరలి రావాలి



ప్రజా పాలన ప్రతినిధిమధిర జులై 18 వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు వైఎస్ షర్మిల ఈ నెల 20వ తేదీన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ దీక్షకు జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగులు తరలిరావాలని వైఎస్ఆర్ తెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయకర్తలు మద్దెల ప్రసాదరావు కోరారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు పలు మండలాల్లో పర్యటించి నిరుద్యోగులను కలిసి వైఎస్ షర్మిల చేపట్టిన నిరుద్యోగ దీక్ష గురించి వివరించారు. ఈ సందర్భంగా మద్దెల ప్రసాద రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు వైయస్ షర్మిల ఈనెల 20న పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో నిరుద్యోగ దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని కలలుగన్న నిరుద్యోగులను ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేశారన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో లక్షా 90 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల ఖాళీలతో కలిపి రాష్ట్రంలో మూడు లక్షల 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో రోజు రోజుకి నిరుద్యోగులు మనోవేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం చెందిన నిరుద్యోగి సానిక నాగేశ్వరావు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైయస్ షర్మిల ప్రతి మంగళవారం నిరుద్యోగ దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 20వ తేదీ మంగళవారం ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి నాగేశ్వరరావు సొంత గ్రామమైన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరుద్యోగ దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈదీక్షలో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ ముదిగొండ, చింతకాని, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు సామినేని రవి, వాక వీరారెడ్డి, మౌలానా, ఐలూరి ఉమా మహేశ్వర రెడ్డి, మల్లారెడ్డి ఆనం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## చెరువులను కుదింపు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన: చెరువులను విస్తీర్ణం పెంచకుండా, కుదింపు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలను నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అధ్యర్యంలో అల్మాస్ గూడ లోని నల్ల కుంట, పోచమ్మ కుంట చెరువులను ఆదివారం నాడు కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు డిసిసి అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..... స్థానిక మంత్రి సభితా ఇంద్రారెడ్డి చెరువుల సుందరికరణల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గొలుసుకట్టు చెరువులను కుదింపు చేస్తున్నారు, వెంటనే ఈ చెరువులను విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెంచని ఎడల కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... చెరువులను సుందరీకరణ లో భాగంగా స్థానిక లీడర్ల మాట వింటూ... స్థానిక ఎమ్మెల్యే, ప్రజలు, కాలనీవాసుల వారి బాధలు అర్థం చేసుకోవడం లేదని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరూ వాపోతున్నారు. వర్షాకాలంలో గతంలో ఉన్న చెరువుల విస్తీర్ణత కుదింపు వల్ల సుందరీకరణ ఏమో కానీ, ముంపు ప్రాంతాలు ఎక్కువగా కనబడతాయని మంత్రి ఆలోచించడం లేదని కాంగ్రెస్ నేతలందరూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్, ఏ. జంగారెడ్డి, సత్యనారాయణ, నవారు మల్లారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నల్లేంటి ధనరాజ్ గౌడ్, నరేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలి, వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ విష్ణు వర్ధన్ రెడ్డి, రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు కాలనీవాసులు

## వర్షాలతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పై డిప్యూటీ మేయర్ పర్యటన



పేండివల్లి, జూలై 18 (ప్రజాపాలన ప్రతినిధి.) వీర్జాదిగాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ ఆదర్శనగర్ కాలనీ రోడ్ నెంబర్1 లో గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో నీరు నిలవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ఆదర్శ నగర్ కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో వర్షం నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి, వర్షం నీరు నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద ముంపు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి చేశారు. వరద ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యల్లో భాగంగా మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేశామని డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన: కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, జూలై18 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ శాంతి నగర్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని స్థానిక కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్లోని శాంతి నగర్లో మ్యాక్స్ విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు డివిజన్లోని ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ,అల్వాల్ భాస్కర్, జనగం రామకృష్ణ, అలుగల అనీల్ కుమార్, బోరంపేట్ జై కృష్ణ , గోరిగే నగేష్, మంద మురళీ కృష్ణ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్, జిత్తు రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, కన్నమైన నరేష్,చిట్టి, తైసీన్,తూప్రాన్ అనిత,గట్టు ఇందిరా,. పెంటమ్మ,వై. విజయ,రఘు,శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల కృషి వల్లనే రైల్వే బ్రిడ్జి

... బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల బ్యూరో, జూలై18, ప్రజాపాలన :బిజెపి నాయకుల కృషి వల్లనే హమాలి వాడ వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ అన్నారు. ఆదివారంమంచిర్యాల పట్టణంలోనీ హమాలి వాడ లో బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం నిరవహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఆ సమస్యలు పరిష్కారినికి కార్యకర్తలందరూ కలిసి పోరాడాలని అన్నారు. పట్టణంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు అదికంగా అయ్యాయని , ప్రభుత్వ భూములు, చెరువుల శిఖం కబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు . అన్యాక్రాంతం ఐన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే అంత వరకు పోరాటం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లాకు మంజూరు చేసిన మెడికల్ కళాశాల మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసి , ఈ విద్యా సంవత్సరం ప్రారంభించాలని డిమాండ్ చేసారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు సంవత్సరాలు అయినా.. ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ కూడా డబుల్ బెడ్ రూమ్ కేటాయించలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మంచిర్యాల పట్టణంలో నెలకొన్న సమస్యల పై రాబోయే రోజుల్లో బిజెపి ప్రజల తరుపున పోరాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బోయిని హరికృష్ణ, గాజుల ప్రభాకర రావు, అరుముళ్ళ పోశం, పెద్దపెల్లి పురుషోత్తం, పురుషోత్తం జాజూ, వెరబెల్లి రవీందర్ రావు, ఆకుల సంతోష్, సోమ ప్రదీప్ చంద్ర, కుదురుపాక గంగన్న, కొండవీటి తిరుమల, రాచకొండ సత్యనారాయణ, ముదారి శ్రీకాంత్, పానుగంటి మధు, తుల ఆంజనేయులు, ముదాం మల్లేష్, బియ్యాల సతీష్ రావు, రంగ శ్రీశైలం, మేన సూరి, సాతిని రాజు, రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు దారులపై కఠిన చర్యలు



జన్నారం జులై 18 ప్రజా పాలన ప్రతినిధి :గ్రామాలలో ఎవరైనా నాటుసారా తయారు దారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసీపీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని చింతగూడ గ్రామంలో కార్డన్ చర్చ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కలప అక్రమ రవాణా చేసినా నిల్వ ఉంచిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు, ఎలాంటి కాగితాలు లేని పలు మోటార్సైకిళ్లను అలాగే నాటు సారా తయారు చేసే వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు, ఈ కార్యక్రమంలో లక్షట్ పేట సిఐ నారాయణ నాయక్ జన్నారం ఎస్ఐ మధుసూదన్ రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,,


Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS
SNEHA CLUB
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com

బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్

బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరం రహస్యం, స్నేహా మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటిని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు ఆధిక వడ్డీలను ఇస్తుంది.

SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS

బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.

స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 19, జులై 2021

# వజ్రం కోసం వనం ధ్వంసం !

పర్యావరణం, అడవులు, ఖనిజాలు, సహజ వనరులు అనేవి ప్రజల సంపద. కానీ లాభాల పేరుతో ప్రభుత్వాలు వీటిని కార్పొరేట్లకు అప్పగిస్తున్నాయి. లాభాల్లో ప్రభుత్వానికి అందే వాటా ద్వారా సంక్షేమ పథకాలు చేపడతామని, ప్రజలకు ఉపాధి లభిస్తుందని ప్రభుత్వాలు ఎన్ని కారణాలు చెప్పినా... జరిగే నష్టాన్ని చూస్తే అది ఏ మూలకు వుండదు. కేవలం ఒక శాతం ధనవంతులు మాత్రమే వినియోగించే ఆభరణం కోసం... పర్యావరణాన్ని నాశనం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

వజ్రాల కోసం మధ్యప్రదేశ్ లో వనాలను నాశనం చేసేందుకు సిద్ధమయ్యారు. 'వజ్రపు కాంతులు' అంటూ పర్యావరణాన్ని హననం చేసే చర్యలు చేపట్టనున్నారు. ఛతర్‌పూర్ జిల్లా బక్స్‌వాహ అడవుల్లో త్వరలో రెండు లక్షలకు పైగా చెట్లను నరికేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బందర్ డైమండ్ బ్లాక్ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ డైమండ్ మైనింగ్ కోసం దాదాపు అన్ని రకాల అనుమతులు తెచ్చుకున్నారు. ఈ ప్రాంతంలో మైనింగ్ పనులు ప్రారంభమైతే పర్యావరణ ముప్పు వాటిల్లడంతోపాటు ఆదివాసులు, వన్యమృగాల మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ ప్రాజెక్టు ద్వారా ఆర్థిక వృద్ధి సాధించడంతోపాటు ప్రజలకు ఉపాధి దొరుకుతుందని ప్రభుత్వం వాదిస్తోంది. నరికిన వృక్షాల కంటే ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటుతామని చెబుతోంది. రెండు దశాబ్దాలుగా సా...గుతున్న 'వజ్రాల వేట'లో భవిష్యత్తులో పర్యావరణానికి, ఆదివాసులకు, వన్యప్రాణులకు ముప్పు వాటిల్లితే అధికార, విపక్షాలుగా వున్న బిజెపి, కాంగ్రెస్ బాధ్యత వహించాల్సి వుంటుంది.

అనుమతుల కోసం రెండు దశాబ్దాలు

మధ్యప్రదేశ్ లో సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనకబడిన జిల్లా ఛతర్‌పూర్. ఈ జిల్లా పరిధిలోనే శతాబ్దాల క్రితం ఏర్పడిన బక్స్‌వాహ అడవులు విస్తరించి వున్నాయి. 2011 సెన్సస్ ప్రకారం ఇక్కడి జనాభా 10,216. అయితే ఈ అడవుల భూగర్భంలో వజ్రాలు ఉన్నాయని 2004లో ఆంగ్లో ఆస్ట్రేలియన్ కంపెనీ 'రియో టింటో' కనుగొన్నది. ఎన్నో సంప్రదింపుల తర్వాత 2010 అక్టోబర్‌లో అప్పటి మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందానికి ముందుకు వచ్చింది. ఈ ప్రాంతంలో వెలికి తీసిన వజ్రాల అమ్మకం ద్వారా వచ్చిన లాభాల్లో పది శాతం మైనింగ్ రాయల్టీ కింద ప్రభుత్వానికి ఇచ్చేందుకు రియో టింటో ఆఫర్ ఇచ్చింది. ఈ ప్రాంతంలో 2.74 కోట్ల క్యారెట్ల వజ్రాలు ఉన్నాయని అంచనా వేశారు. ఆ సమయంలో 971 హెక్టార్లలో అనుమతుల కోసం కంపెనీ ప్రయత్నించింది. సుమారు ఐదు లక్షల వృక్షాలను నరికేందుకు ప్రణాళికలు సైతం రూపొందించింది.

పర్యావరణాన్ని కాపాడేందుకు, డైమండ్ మైనింగ్‌ను ఆపేందుకు పర్యావరణ కార్యకర్త, ఆర్.టి.ఐ కార్యకర్త షెహ్లా మసూద్ ప్రయత్నించారు. 2011లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, అప్పటి హోం మంత్రితోపాటు పార్లమెంట్ సెలెక్ట్ కమిటీకి మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని ఆమె లేఖలు రాశారు. అంతేకాకుండా అనుమతుల జారీలో నిబంధనలు ఎందుకు ఉల్లంఘించారంటూ మధ్యప్రదేశ్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వివరణ కోరింది. 2011 ఆగస్టు 16న షెహ్లా మసూద్ పట్టపగలే హత్యకు గురయ్యారు. ఆ సమయంలో చాలా మంది రియో టింటో కంపెనీ, డైమండ్ మాఫియాతో పాటు స్థానిక బిజెపి నాయకులపై అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఖండించి కేసును సిబిఐ కి అప్పగించింది. షెహ్లా మసూద్ హత్య తర్వాత... ప్రముఖ పర్యావరణ పరిరక్షకుడు వాల్మీక్ థాపర్, 'పహల్' ఎన్.జి.ఓ, పలు స్వచ్ఛంద సంస్థలు... మైనింగ్ కు వ్యతిరేకంగా ఆందోళనలను ముందుకు తీసుకెళ్లాయి. ఫలితంగా 2016 మార్చిలో మైనింగ్‌కు ఎంచుకున్న ప్రాంతంలో నిబంధనలను ఉల్లంఘించకూడదని, టైగర్ కారిడార్ సమీప ప్రాంతమని అటవీ సలహా కమిటీ నిర్ధారించింది. ఈ మైనింగ్‌ను జాతీయ పులుల సంరక్షణ సంస్థ కూడా వ్యతిరేకించింది. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పటి శివరాజ్ సింగ్ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం 2016 మైనింగ్ అనుమతులన్నింటిని రద్దు చేయాల్సి వచ్చింది. 76 హెక్టార్ల ప్రాంతంలోనైనా మైనింగ్ చేసేందుకు అనుమతులు ఇవ్వాలని రియో టింటో కంపెనీ కోరినా, దీన్ని కూడా అటవీ సలహా కమిటీ నిరాకరించింది. ఈ నేపథ్యంలో తాము ఈ ప్రాజెక్టును వదిలిపెడుతున్నట్టు 2017 ఫిబ్రవరిలో రియో టింటో కంపెనీ ప్రకటించింది. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగిపోతే అందరూ సంతోషించి వుండేవారు.

కమల్‌నాథ్ నేతృత్వంలో 2018లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వజ్రాల మైనింగ్ కోసం బందర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు ఖర్చు రూ. 2500 కోట్లు కాగా, దీని ద్వారా రూ. 5500 కోట్లు సంపాదించవచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. మైనింగ్ కోసం వేలం ప్రక్రియను చేపట్టారు. ఇందులో 34 మిలియన్ క్యారెట్ల వజ్రం వున్నట్లు, ప్రతి సంవత్సరం 3 మిలియన్ క్యారెట్ల వజ్రాలు ఇక్కడ లభిస్తాయని అంచనా వేశాయి. చాలా కంపెనీలు ఈ వేలంలో పాల్గొన్నా ఆదిత్య బిర్లా గ్రూపుకు చెందిన 'ఎస్సెల్ మైనింగ్' 50 ఏళ్ల లీజుకు మైనింగ్‌ను దక్కించుకుంది. అయితే 374 హెక్టార్ల అటవీ ప్రాంతంలో మైనింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. మైనింగ్ చేపట్టడం ద్వారా వచ్చిన లాభాల్లో 58 శాతం ఆదిత్య బిర్లా గ్రూప్, 42 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా అని ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. తదనంతర పరిణామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోగా, బిజెపి మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ ప్రభుత్వం కూడా ఈ ప్రక్రియను ముందుకు నడిపించింది.

పర్యావరణం, అడవులు, ఖనిజాలు, సహజ వనరులు అనేవి ప్రజల సంపద. కానీ లాభాల పేరుతో ప్రభుత్వాలు వీటిని కార్పొరేట్లకు అప్పగిస్తున్నాయి. లాభాల్లో ప్రభుత్వానికి అందే వాటా ద్వారా సంక్షేమ పథకాలు చేపడతామని, ప్రజలకు ఉపాధి లభిస్తుందని ప్రభుత్వాలు ఎన్ని కారణాలు చెప్పినా... జరిగే నష్టాన్ని చూస్తే అది ఏ మూలకు వుండదు. అంతే కాకుండా ఇక్కడ ఉత్పత్తి అయ్యేది వజ్రాలు. ఇవి కేవలం ఒక శాతం ధనవంతులు మాత్రమే వినియోగించే ఆభరణం. 99 శాతం మంది ప్రజలకు వీటి ద్వారా ఎలాంటి లాభం ఉండదు. ఇలాంటి వాటి కోసం పర్యావరణాన్ని నాశనం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని పర్యావరణవేత్త నేహా సింగ్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. వజ్రాల గనికి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాలని అభ్యర్థిస్తూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గడప కూడా తొక్కారు. ఇప్పటికే ట్విట్టర్ వేదికగా 'సేవ్ బక్స్‌వాహ ఫారెస్ట్' పేరిట ప్రచారం కూడా చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కారణంగా ఏర్పడే పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా సామాన్యులు, పర్యావరణవేత్తలు పాల్గొని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

భూమి లోలోపలి పొరల్లో అత్యధిక ఉష్ణోగ్రత, పీడనాల వద్ద కర్బన అణువులు ఘనీభవించగా ఏర్పడేదే వజ్రం. కార్బన్ డయాక్సైడ్ ద్వారా ఇవి తయారవుతాయి. వజ్రాలు రూపొందడానికి కొన్ని వేల సంవత్సరాల సమయం పడుతుంది. అయితే వజ్రాల వెలికితీత కోసం మైనింగ్ చేపట్టడం, పర్యావరణాన్ని నాశనం చేయడం, వన్యప్రాణులకు హాని కలిగించడం నచ్చని కొన్ని కంపెనీలు కృత్రిమంగా వజ్రాలు తయారు చేసే పరిశోధనలు చేపట్టాయి. కర్బన వాయువులను అధిక పీడనంతో వజ్రాలు తయారు చేయగలిగారు. భూగర్భంలో లభించే వజ్రాలకు, కృత్రిమంగా ఇలా తయారు చేసిన వజ్రాలకు నాణ్యతలో ఎలాంటి తేడా కనిపించలేదు. ధర కూడా తగ్గింది. దాంతో కృత్రిమ వజ్రాల వాడకం కూడా పెరిగింది. ప్రకృతికి ఎలాంటి హానీ కలిగించకుండా వజ్రాలను తయారు చేసే అవకాశమున్నా... పర్యావరణాన్ని, అడవులను నాశనం చేసే చర్యలు ఎందుకు చేపడుతున్నారన్నది పర్యావరణవేత్తల ప్రశ్న. దీనిపై దాటవేతలు తప్ప ప్రభుత్వాల దగ్గర సమాధానం లేదు.

# అ ఆ ఇ ఈ.. కరుగుతున్న తెలుగుభాష

దక్షిణాది నాలుగు ప్రధాన భాషల్లో తెలుగు చివర పుట్టినది. తమిళ, మలయాళ, కన్నడ భాషలు మనకంటే ముందు పుట్టినవి. లిపి పరిణామ క్రమం కూడా ఇదే వరుసలో ఉంటుంది. ఇంతకంటే తెలుగు భాషోత్పత్తి, వికాసం, చరిత్ర విషయాలు ఇక్కడ అనవసరం. అయితే మిగతా మూడు భాషలకంటే ముందు అంతరించిపోయే ప్రమాదం ఎక్కువగా ఉన్నది మాత్రం తెలుగుకే. తెలుగు నామరూపాల్లేకుండా ఎప్పటికి పోతుంది అన్నది మన ప్రయత్నాలను బట్టి ఉంటుంది. ఇప్పటి మన సంకల్పం, పట్టుదల ప్రకారం చూస్తే- కచ్చితంగా ఇంకో రెండు వందల ఏళ్ళల్లో మొదట తెలుగు లిపి అదృశ్యం కావచ్చు. మాట్లాడే భాషగా తెలుగు ఇంకొంత ఎక్కువ కాలం బతకవచ్చేమో కానీ- ఆ మాట్లాడే తెలుగులో తెలుగు పది శాతం మిగిలి ఉంటే గొప్ప. ఇంకో అయిదు వందల సంవత్సరాల తరువాతి వారికి ఇప్పటి మన వాడుక తెలుగు శ్రీనాథుడి పద్యాల్లా ఎవరయినా విడమరచి చెబితే తప్ప అర్థం కాకపోవచ్చు. కనీసం ఇంకో పది వేల సంవత్సరాలయినా బతికి, బట్ట కట్టి, బలుసాకయినా తిని, నిలబడగల కండపుష్టి, ఎముకల బలం తెలుగుకు ఉన్న మాట నిజమే అయినా-ఇప్పటి పరిస్థితులు మాత్రం అందుకు అనుగుణంగా లేవు. తెలుగు లిపి నెమ్మదిగా విలువ లేనిది అవుతుంది. తరువాత మాట కూడా విలువ లేనిదే అవుతుంది. కచ్చితంగా ఇదంతా ఎప్పటికి జరుగుతుంది? అని తేల్చడం ఈ వ్యాసం ఉద్దేశం కాదు. మహా అయితే ఇంగ్లీషు రాని తెలుగువారు మాత్రమే తెలుగు మాట్లాడుతుంటారు. భవిష్యత్తులో తెలుగు మాట్లాడేవారిని అనాగరికులుగా చూడరని భరోసా అయితే ఏమీ లేదు. ఇంతకంటే లోతుగా భాష కనుమరుగయ్యే ప్రమాదం గురించి మాట్లాడి ప్రయోజనం లేదు. మన పొరుగున కర్ణాటక సముద్రతీరం మంగళూరు-ఉడిపి ప్రాంతాల్లో తుళు మాట్లాడతారు. తుళు ప్రత్యేక భాషే అయినా, కోటి మందికి పైగా తరతరాలుగా మాట్లాడుతున్నా లిపి లేదు. కన్నడ లిపిలోనే తుళు భాషను రాయాలి. నిజానికి ఆరు వందల సంవత్సరాల క్రితం వరకు తుళుకు ప్రత్యేక లిపి ఉండేది. అనేక కారణాల వల్ల లిపిని వాడక అంతరించిపోయింది. కృష్ణదేవరాయల మాతృభాష తుళు. తుళు తన సొంత లిపిని మరచిపోయి, కన్నడ లిపిలోకి కుచించుకుపోయినట్లు- మన తెలుగు లిపి కూడా ఇంగ్లీషులోకి కుచించుకుపోయి సొంత లిపిని పూర్తిగా మరచిపోయే రోజులు ఎంతో దూరంలో లేవు. ఒక లిపి ఏర్పడడానికి వేల ఏళ్ల సమయం పడుతుంది. మొనదేలిన రాయి ప్రవాహంలో ఒరుసుకుని, ఒరుసుకుని నున్నగా, గుండ్రంగా తయారయినట్లు తెలుగు లిపి కూడా గుండ్రంగా, అందంగా ఏర్పడింది. నవ్వుతున్నట్లు 'అ'అక్షరం ఎంత అందంగా ఉంటుంది? పురి విప్పిన నెమలిలా 'ఖ'ఉంటుంది. కీర్తికి పెట్టిన కిరీటంలా 'గ' ఉంటుంది. బుగ్గన సొట్టలా 'ఠ' ఉంటుంది. రాయంచలా 'హ' ఉంటుంది. తెలుగు వర్ణమాల అచ్చులు, హల్లుల అందం, అవి ఏర్పడ్డ పద్ధతి మనకు పట్టని పెద్ద గ్రంథం. భాషకు శాశ్వతత్వం ఇచ్చేది, తరతరాలకు భాషను అందజేసేది లిపి. మాట్లాడే మొత్తం భాషకు ఒక్కోసారి లిపి చాలకపోవచ్చు. తెలుగులో దాదాపుగా మాట్లాడే భాషకు తగిన, బాగా దగ్గరయిన వర్ణమాల ఉంది. అంత నిర్దుష్టమయిన, నిర్దిష్టమయిన లిపి తెలుగుకు ఉంది. ముత్యాల్లాంటి, రత్నాల్లాంటి తెలుగు అక్షరాలు మనకెందుకో వికారంగా కనిపిస్తున్నాయి. అన్వయించుకోవాల్సినవిగా అనిపిస్తున్నాయి. వాడకూడనివిగా అనిపిస్తున్నాయి. తెలుగు భాష అవసరాలకే అయినా తెలుగు లిపిలో రాయడం తక్కువతనంగా అనిపిస్తోంది. తెలుగుకు తెలుగు లిపే అంటరానిదిగా అవుతోంది. తెలుగును ఇప్పుడు ఇంగ్లీషులో రాయడం ఫ్యాషన్. మర్యాద. ట్రెండ్. క్షుద్రులెరుగని నిర్నిద్ర గానమిదిపాటకు fools who dont know the song singing with-out sleep లాంటి అనువాదం చేస్తుంటే తెలుగు భావాన్ని ఇంగ్లీషులోకి తీసుకెళుతున్నారని సంతోషించవచ్చు. కానీ జరుగుతున్నది కేవలం లివ్యంతరీకరణ మాత్రమే. Kshudrulerugani nirnidra ganamidi అని రాస్తున్నారు. ఇలా రాయడంవల్ల లండన్ లో షేక్స్ పియర్లు, అమెరికాలో నోమ్ చాస్కీలు మన తెలుగును సులభంగా చదివి అర్థం చేసుకుంటున్నారేమో తెలియదు. తెలుగు లిపిని మాత్రం ఘోరంగా అవమానిస్తున్నారు. లిపిని రద్దు చేసినా దుర్మార్గమయిన పావం మూటగట్టుకుంటున్నారు. మన నిలువెత్తు సంతకాన్ని మనది కాకుండా చేస్తున్నారు. పలికే మాటను సంకేతించే అక్షరం పుట్టడానికి కొన్ని యుగాల సమయం పట్టింది. దాన్ని చెరిపేయడానికి పదేళ్ల సమయం సరిపోయింది. ప్రత్యేకించి సినిమా పాటల లిరికల్ రిలీజ్ లన్నీ ఇలా ఇంగ్లీషు లిపిలోనే జరగాలని తెలుగు సినీ పరిశ్రమ రాసుకున్న రాజ్యాంగం. ఈమధ్య చిరంజీవి ఆచార్య సినిమా లాహే లాహే లాహే పాటను యూ ట్యూబ్ లో ఆరు కోట్ల మంది చూశారు. మణి శర్మ మంచి సంగీతం. రామజోగయ్య శాస్త్రి చక్కటి రచన. పాట అద్భుతంగా, నిండు తెలుగు కండతో ఉంది. ఆధ్యాత్మిక, వేదాంత విషయాలను సాధారణ పరిభాషలో ప్రతీకాత్మకంగా చెప్పిన తీరు బాగుంది. నూటికి నూరు మార్కులు వేయదగ్గ రచన. మంచి కొరియోగ్రఫీ. లవ్ స్టోరీ సినిమా సారంగదరియా సాయి పల్లవి జానపదగీతం అసాధారణంగా ఇరవై అయిదు కోట్ల మంది చూశారు. ఈ రెండు పాటలు తెలుగువే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. ఇవే కాదు. ఏ పాటలయినా ఇంగ్లీషులోనే ఉండాలని నియమమేదో పెట్టుకున్నట్లున్నారు. తెలుగు పాటలకు తెలుగు లిపిలో టెక్స్ట్ పెడితే జరిగే నష్టాలేమిటో, పెట్టడానికి కష్టాలేమిటో ఇంగ్లీషు తండ్రికే తెలియాలి. నిజంగా తెలుగును ఇంగ్లీషులో రాయడం వల్ల వ్యాపార ప్రయోజనాలుంటే ముందు తెలుగు లిపిలో ఇచ్చి, తరువాత ఇంగ్లీషులో ఇవ్వవచ్చు. అప్పుడు అసలు భాషకు తగిన గౌరవం ఇస్తూనే, కొసరు భాష ఉపయోగాన్ని కూడా పిండుకోవచ్చు. ఇప్పటికీ శ్రీలంకలో ప్రభుత్వ బోర్డుల్లో మొదట వారి అధికార భాష సింహళీ, తరువాత ఎక్కువ మందికి తెలిసిన తమిళం, దాని కింద మూడో లైన్లో ఇంగ్లీషులో రాస్తున్నారు. మనసుంటే మార్గముంటుంది. కోల్డ్ బ్లడెడ్ మర్డర్ అని ఒక మాట ఉంది. మూడో కంటికి తెలియకుండా తడి గుడ్డతో గొంతు కోయడం. చుక్క రక్తం చిందకుండా గుండె కోయడం. అలా మనం తెలుగు లిపిని సైలెంట్ గా మర్డర్ చేస్తున్నాం. ఇన్నాళ్లు ఈ లిపి హత్యా నేరంలో తెలుగు సినీ పరిశ్రమ ఒకటే ఉండేది. ఇప్పుడు కార్పొరేట్ కంపెనీల ప్రకటనలు కూడా తోడయ్యాయి. మనకు మనమే చెరిపేసుకుంటున్న చరిత్ర మనది. మనకు మనమే అక్షరాన్ని బూడిద చేసుకుంటున్న పాపం మనది. మనకు మనమే నిరక్షరులుగా మిగిలే దైన్యం మనది. తెలుగు అక్షరం గుక్క పట్టి ఏడుస్తున్నా వినిపించుకోని పుట్టు చెవుడు మనది. తెలుగు అక్షరం గుండెలు బాదుకుంటున్నా చూడలేని పుట్టు వైకల్యం మనది. తెలుగు పట్టని వైక్లబ్యం మనది. ఎవ్వరూ భయపడకండి. తెలుగును నడి బజారులో పట్ట పగలు అందరు చూస్తుండగా ఖూనీ చేసినా ఎవరూ కేసులు పెట్టరు. పెట్టినా నిలబడవు. నిలబడినా శిక్ష పడదు. పడినా అమలు కాదు. త్వరగా పిడికిలి బిగించి ఉరికి రండి!తలా ఒక పిడిబాకు చేతబట్టి ఉబికి రండి! తెలుగును కసితీరా పొడిచి పొడిచి చంపేద్దాం. తెలుగును తెలుగు లిపిలో రాస్తే అమ్మ భాష. తెలుగును ఇంగ్లీషు లిపిలో రాస్తే ?

డా. మోదుగుల సుబ్బారావు
ఫోన్ : 94928 41257.



## పోలవరం పొంగుతుంది

పేద గుండె అదురుతుంది .
ఉన్న ఊర్లు వదులు గోడుతున్నారు.
కన్నవాళ్ళ కన్నీళ్లు పెడుతున్నారు.

మట్టిని నమ్ముకున్న వారు
మన్నై పోతున్నారు.
ఉన్న ఊరు పై మమకారం
చంపుకొని బతుకుతున్నారు.

త్యాగధనులుజి
పోలవరం ప్రజలు.
సర్వం కోల్పోయిన
నిర్భాగ్య జీవులు.

నీటి రాశుల కోసం
నీడను కోల్పోయారు.
రాష్ట్ర ప్రగతి కోసం
రాబడిని కోల్పోయారు.

నిరాశ్రయులకుజి
నీడను కల్పిస్తామన్నారు.
అరకొర పనిచేసి
అరచేతిలో పెడుతున్నారు.

ఉండటానికి ఇల్లు లేదు
చేతిలో పనిలేదు.
బ్రతికేందుకు బ్రతుకు లేదు .
బ్రతుకు భద్రత లేదు.

పాలకులు పని చేయాలి
ప్రజలను కాపాడాలి.
త్యాగాలను మరువరాదు.
పేదరికం పెంచరాదు.

**చోడి ఆదినారాయణ.**
**ప్రజా హక్కుల సాధన సమితి కన్వీనర్.**

## పాలకుల ఆయుధం

పౌర హక్కులకు భంగం.
వాక్ స్వాతంత్ర్యానికి విఘాతం.
అదే దేశ ద్రోహం చట్టం.

బ్రిటిష్ వారిని ఎదిరించారు.
స్వయం పాలన కోరుకున్నారు.
స్వేచ్ఛా పి పాసులను నింపుకున్నారు.
ప్రజలను దేశద్రోహం చట్టంతో
చంపుతున్నారు.

అన్యాయంను అమలు చేస్తున్నారు.
ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారు.
చట్టంలో సెక్షన్లు వాడుతున్నారు.
ప్రజలు జీవించే హక్కును కాలరాస్తున్నారు.

పగ తీర్చుకునేందుకు
పాతు పతాస్త్రారం సెక్షన్ 124ఎ.
ప్రజా ఉద్యమాలను అణచివేసే బ్రహ్మాస్త్రం
దేశ ద్రోహ చట్టం.

దేశ సర్వోన్నత న్యాయమూర్తి లే
ఆందోళన చెందుతున్నారు.
దేశద్రోహం చట్టం
అవసరమా అని ప్రశ్నిస్తున్నారు.

పసలేని చట్టంతో
పనిలేదంటున్నారు.
చట్ట సవరణతో
సరి చేయమంటున్నారు.

పాలకులు ఇప్పటికైనా
కళ్ళు తెరవాలి.
ప్రజల హక్కులను హరించే
చట్టాలను రద్దు చేయాలి.

**చోడి ఆదినారాయణ.**
**ప్రజా హక్కుల సాధన సమితి కన్వీనర్.**



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కోరుట్ల,జూలై 18 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.తదినంతరం టి.టి.డి కల్యాణ మండపం ప్రహరీ గోడకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటి నారాయణ,జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు, వివిధ గ్రామ సర్పంచులు,ఎంపిటిసిలు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు గ్రామపంచాయతీ నందు ప్రతి ఇంటింటికీ మొక్కలు పంచు కార్యక్రమం



మధిర జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండల పరిధిలోగల మాటూరు పంచాయతీ నందు మాటూరు మరియు ఎస్సీ కాలనీ బి.సి.కాలనీ ప్రజలకు గత ఎనిమిది రోజుల నుంచి ఇంటింటికి మొక్కలు పంచి పెట్టడం జరిగింది అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సీ కాలనీ బి.సి.కాలనీ వాసులకు ప్రతి ఇంటికి మొక్కలు పంచి పెట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐదవ వార్డు నెంబర్ మేడిశెట్టి వరలక్ష్మి చేతుల మీదుగా ఐదో వార్డులో అందరికీ మొక్కలు పంచి పెట్టినారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎస్ కే జానీ రాయబారపు కాటయ్య గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్. ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## పోరాటం తో సాధించిన భూమి ప్రజలకు పంచాలి: సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు చెరుపల్లి సీతారాములు



రంగారెడ్డి, జులై18 ప్రజాపాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పోల్కంపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గతంలో పోరాటం చేసిన భూమిలో ప్రజలు చదును చేశారు.20 ఏండ్ల క్రితం సీపీఎం పార్టీ నాయకత్వం లో గ్రామంలో 60 ఎకరాల భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచ్చారు. సర్వే నెం 154 లో 8 ఎకరాల్లో భూమిని పేదలు దున్ని పంటవేసుకొన్నారు. దింట్లో3 ఎకరాలు పోరాటపటిమ ల వల్ల వచ్చిన భూమిని సాదించారు. మరో సర్వే నెం 176 లో 3 ఎకరాల భూమిని అప్పట్లో సీపీఎం పార్టీ నాయకులు గా ఉన్న దేరంగుల నర్సింహా పైన భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే ఇప్పుడు సీపీఎం నుండి %తీం% లో కి వెళ్లిన పోయిన నర్సింహా భూమి పేదలకు ఇవ్వడంలో మొండివైఖరి అవలంబిస్తున్నారు. సీపీఎం పార్టీ మొత్తం6 ఎకరాల భూమిని పంచుతామని చెప్పిన నర్సింహా నా భూమి అని అంటున్నారు.ఈ కమ్యూనిస్టులు సాధించిపెట్టిన భూమిని పంచకపోతే తే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని చేరి పెల్లి సీతారాములు తెలిపారు .కార్యక్రమంలో సిపిఎం నాయకులు సమేల్, ఆమని గంటివెంకటేష్,సీపీఎం మండలం కార్యదర్శి జంగయ్యా చెరుకూరి నర్సింహ. గూడెంఅశోక్. పంది వెంకటేష్. చెరుకూరి ఆనంద్ . కంబాల పెల్లిఇస్తారి. ఎండి ఉస్మాన్ .వై బాలయ్య. పంది యాదయ్య. దన్ ఈశ్వర్ . మల్లేష్ దొండ పుష్పమ్మ.చెరుకూరి కమలమ్మ . తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతాలకు పండుగలు శాంతియుతంగా జరగాలి: సీఐ మహేందర్ రెడ్డి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : కుల, మతాలకు అతీతంగా రాబోయే పండుగలు ప్రతి ఒక్కరు శాంతియుతంగా జరుపుకోవాలని మీర్ పేట్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం నాడు స్టేషన్ పరిధిలోని వివిధ మస్జీద్ కమిటీ వాళ్లతో, దేవాలయల కమిటీ వాళ్లతో, పలు కాలనీ కమిటీ సభ్యులతో రాబోయే కుల మతాలకు సంబంధించిన పండుగలు ప్రతి ఒక్కరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసి జరుపుకోవాలని పలువురితో మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్ పేట్ సీ.ఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..... రాబోయే బక్రీద్, బోనాల పండుగలను హిందూ, ముస్లిం సంప్రదాయమైన పండుగలు కులామతాలకు అతీతంగా శాంతి యుతంగా జరుపుకోవాలని, కరోనా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అలాగే చట్టాన్ని ఎవరు చేతులలోకి తీసుకోకూడదాని, ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినపుడు పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఏదైనా వాహనం లో పశువుల అక్రమ రవాణా జరిగినపుడు పోలీస్ దృష్టికి తీసుకురావాలని, పండగల తరువాత వ్యర్థ పదార్తలను విధిగా చెత్త డబ్బాలలో వేయడం కోసం ప్రజలల్లో అవగాహనా కల్పించే బాధ్యత ప్రతి సభ్యులపై కూడా వుందిని అన్నారు. కొత్తవ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, పోలీసులు ప్రజలకోసం ఇరవై నాలుగు గంటలు నిర్వీరమంగా పనిచేస్తున్నారు. ప్రజలు కూడా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పండగలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పీ స్ కమిటీ సభ్యులతో పాటు ఎస్సైలు మారయ్య, వెంకట్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి , బాధ్య నాయక్, పలువురు ఇతరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మనుగడ



**హరితహారంలో రాష్ట్రం దేశానికే స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

జిన్నారం, జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: చెట్లతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమం దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పటాన్చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో "ఎవెన్యూ ప్లాంటేషన్" లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నేతలతో కలసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 230 కోట్ల మొక్కలు నాటి 33 శాతం హరిత తెలంగాణను సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమాని చేపట్టారని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి హరిత తెలంగాణ సాధన కొరకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో 15 ఫీట్ల పొడవుగాల 600 మొక్కలను జిన్నారం గ్రామ పంచాయతీకి అందజేసినందుకుగాను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కి సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి,టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు వెంకటేశం గౌడ్,ఎంపీటీసీ లావణ్య నరేష్,ఉప సర్పంచ్ సంజీవ,వార్డు సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్,ఉప సర్పంచ్ సంజీవ,సర్పంచులు ఆంజనేయులు,జనార్దన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్,వార్డు సభ్యులు శ్రీధర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,మహేష్ యాదవ్,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,నాయకులు బ్రహ్మేందర్ గౌడ్,మంద రమేష్, నర్సింహ రెడ్డి,సి. హెచ్ వెంకటేష్, మోహన్, కొరబోయిన యాదయ్య,నర్సింగ్ రావు,వెంకటేష్ యాదవ్,మహేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్ మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటం తో వచ్చిన భూమి ప్రజలకు పంచాలి:దేరంగుల నరసింహా

రంగారెడ్డి, జులై18 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పోల్కంపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గతంలో పోరాటం చేసిన భూమిలో ప్రజలు చదును చేశారు.20 ఏండ్ల క్రితం సీపీఎం పార్టీ నాయకత్వం లో గ్రామంలో 60 ఎకరాల భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచ్చారు. సర్వే నెం 154 లో 8 ఎకరాల్లో భూమిని పేదలు దున్ని పంటవేసుకొన్నారు. దింట్లో3 ఎకరాలు పోరాటపటిమ ల వల్ల వచ్చిన భూమిని సాదించారు. మరో సర్వే నెం 176 లో 3 ఎకరాల భూమిని అప్పట్లో సీపీఎం పార్టీ నాయకులు గా ఉన్న దేరంగుల నర్సింహా పైన భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే ఇప్పుడు సీపీఎం నుండి %తీం% లో కి వెళ్లిన పోయిన నర్సింహా భూమి పేదలకు ఇవ్వడంలో మొండివైఖరి అవలంబిస్తున్నారు. సీపీఎం పార్టీ మొత్తం6 ఎకరాల భూమిని పంచుతామని చెప్పిన నర్సింహా నా భూమి అని అంటున్నారు.ఈ కమ్యూనిస్టులు సాధించిపెట్టిన భూమిని పంచకపోతే తే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని చేరి పెల్లి సీతారాములు తెలిపారు .కార్యక్రమంలో సిపిఎం నాయకులు సమేల్, ఆమని గంటివెంకటేష్,సీపీఎం మండలం కార్యదర్శి జంగయ్యా చెరుకూరి నర్సింహ. గూడెంఅశోక్. పంది వెంకటేష్. చెరుకూరి ఆనంద్ . కంబాల పెల్లిఇస్తారి. ఎండి ఉస్మాన్ .వై బాలయ్య. పంది యాదయ్య. దన్ ఈశ్వర్ . మల్లేష్ దొండ పుష్పమ్మ.చెరుకూరి కమలమ్మ . తదితరులు పాల్గొన్నారు.

## ఆసాంఘీక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యమే (ఆపరేషన్ చబుత్ర)



జగిత్యాల, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూశర్మ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాల నిర్ములన లక్ష్యమే (ఆపరేషన్ చబుత్ర) అని పోలీసులు తెలియజేశారు. శనివారం రోజున కోరుట్ల మెట్పల్లి పట్టణంలో అర్ధరాత్రి పోలీసులు ఆపరేషన్ చబుత్రాను నిర్వహించారు. యవకులు అర్ధరాత్రి వేళల్లో ప్రధాన కూడళ్ల వీధులు రోడ్లు ఫుట్‌పాత్‌లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో రాష్ డ్రైవింగ్ హారన్లు కొడుతూ ప్రధాన కూడళ్లలో వాహనాలను నిలిపి గుంపులుగా అనుమానస్పదంగా తిరుగుతున్న 70 మంది యువకులను అదుపులోకి తీసుకోని వారి బైకులను పోలీసులు సీజ్ చేసి వారి తల్లితండ్రులను పిలిపించి శనివారం రోజున కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని ముఖ్యంగా యువకులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశం ఉన్నదని తల్లిదండ్రులు పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇకనుండి జిల్లాలో తరచుగా ఆపరేషన్ చబుత్రా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై అనవసరంగా గుంపులుగా సంచరిస్తూ సామాన్య ప్రజానీకానికి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే వారిపై టౌన్ న్యూసెన్స్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడానికే చెక్ డ్యాముల నిర్మాణం



జగిత్యాల, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల్ గుల్లపెట్ లో 170 లక్షలతో నిర్మాణ చివరి దశలో ఉన్న చెక్ డ్యాములను ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే వ్యవసాయానికి రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నదని అన్నారు. మిషన్ కాకతీయ చెక్ డ్యామ్ల నిర్మాణం ఎస్సారెస్పీ కెనాల్ తూముల ఏర్పాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం 24 గంటల కరెంట్ నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ఉక్కుపాదం రైతు భీమా రైతు బంధు కొత్త పాస్ బుక్ పంపిణీ ధరణి పోర్టల్ ఏర్పాటు రైతు వేదికల నిర్మాణం ప్రతి 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ అధికారి నియామకం ఇలా రైతుల సంక్షేమానికి అభివృద్ధికి కృషిచేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈనాడు గుల్లపేటలో చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల ఎక్కడికక్కడ నీటి జలాలు ఒడిసిపట్టడం వల్ల ఆ ప్రాంతాలో భూగర్భజలాలు పెరుగుతాయని బావుల్లో నీరు పుష్కలంగా ఉంటుందని బోర్లు వేసే పరిస్థితి తప్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్ ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు బాల ముకుందాం సర్పంచ్ తిరుపతి రాజిరెడ్డి ఏఎంసి డైరెక్టర్ నరేష్ నాయకులు శ్రీపాల్ శ్రీనివాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు, ఎల్ఈడీ బల్బుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చేరు, జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: జిహెచ్ఎంసి పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పటాన్చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణలో పారిశుద్ధ కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ పరికరాలు, యూనిఫామ్ ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. నగరంలో పచ్చదనం-పరిశుభ్రత వెల్లివిరియడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ప్రశంసనీయమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



– బి ఎస్ రాములు
సెల్: 8331966987

(పదమూడవ భాగం)

25. నేను మూఢ విశ్వాసాలను ప్రోత్సహించనని, శాస్త్రీయ, సైంటిఫిక్ అవగాహణ పెంపొందించడానికి పని చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. నేను సమాజం నిరంతర ప్రవాహశీలమైనదని, నిత్యం మార్పు సహజమని అంగీకరిస్తూ, అంగీకరిస్తానని, సైన్స్ టెక్నాలజీ, అభివృద్ధి ఫలాలను, మానవులందరికీ సమంగా అందేందుకు పని చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.
26. విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధి, సమిష్టి కృషి పట్ల అందరికి ఉచితంగా అందించేందుకు శాయశక్తులా పని చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.
27. సమాన పనికి, సమాన వేతనం ఇస్తానని, ఇచ్చుటకు శాయశక్తులా కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.
28. దేశ రక్షణ విషయంలో, పౌరుల రక్షణ విషయంలో, నావంతు కర్తవ్యం నిర్వహిస్తానని, ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత కనీసం మూడేళ్ళపాటు సైన్యంలో విద్య నేర్చుకుంటూనే పని చేయడాన్ని ప్రోత్సహిస్తానని ప్రమాణం చేస్తున్నాను.
29. అసమానతలను తొలగించడానికి పని చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.
30. నేను చేసే ప్రతిపనిని చిత్తశుద్ధితో చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. అభివృద్ధిలో, చైతన్యంలో, సంస్కృతిలో, నాయకత్వంలో వెనుకబడిన వారికి, అభివృద్ధి చెందినవారికి, అభివృద్ధి చెందాల్సిన వారికి మధ్యగల అంతరాన్ని తొలగించడానికి ప్రజాస్వామ్య యుతంగా మనచా, వాచా, కర్మేణ త్రికరణ శుద్ధితో పని చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.

(ప్రతి సభలో, శిక్షణా తరగతుల్లో, సదస్సుల్లో ఈ ప్రమాణాలు చేయాలి. వీటి పాటలుగా, నినాదాలుగా, ప్రసంగాలుగా రూపొందించుకోవాలి.)

### ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రజాప్రతినిధుల నిష్పత్తిని ఒకసారి పరిశీలిద్దాము

1. చైనాలో 2980
2. ఇండియాలో 543+245
3. యు కె లో 650+793
4. ఇటలీ 630+321
5. జర్మనీ 709+69
6. జపాన్ 465+242
7. రష్యా 450+168.
8. అమెరికా 435+100.

జనాభా నిష్పత్తి ప్రకారం చూసినప్పుడు చైనా అమెరికా యూకే జర్మనీ రష్యా లతో పోల్చినప్పుడు ఇండియాలో 2650 మంది పార్లమెంటు సభ్యులు ఉండాలి . అప్పుడే ప్రజలకు సరైనటువంటి ప్రాతినిధ్యం లభిస్తుంది . ఇప్పుడు అందులో నాలుగవ వంతు కూడా ప్రాతినిధ్యం లేదు. ఇతర దేశాలతో పోల్చినప్పుడు నాలుగైదు రెట్లు మన సీట్లు పెంచుకోవడం అవసరం. నేడు నడుస్తున్న ప్రజాస్వామ్యం ప్రజలకు అందుబాటులో లేని ప్రజ స్వామ్యంగా మారిపోతున్నది . కనుక అమెరికా చైనా ఇంగ్లాండ్ తో పోల్చినప్పుడు ఇండియాలో లో పార్లమెంటులో సభ్యుల సంఖ్య నాలుగున్నర రెట్లు పెరగాలి అలాగే శాసనసభల్లో కూడా రాష్ట్రంలో నాలుగు రెట్లు పెరగాలి . జనాభా ప్రకారం చూస్తే లండన్ లో 97 వేల జనాభాకు ఒక పార్లమెంట్ సభ్యుడు ఉన్నాడు. ఇండియాలో ఆరు లక్షల 58 వేల మందికి ఒక పార్లమెంట్ సభ్యుడు ఉన్నాడు. ఎంత తేడా ఉందో గమనించండి. ఇలా ఉన్నప్పుడు ప్రజలకు ప్రజాస్వామ్యం ఎలా అందుబాటులోకి వస్తుంది? ప్రాతినిధ్యం పెంచడం పరిష్కారం.

### మార్క్సిజం మౌలిక గ్రంథాలు

మార్క్స్, ఎంగెల్స్‌లు మహోన్నత మానవతావాదులు. ప్రపంచ చరిత్రను లోతుగా అధ్యయనం చేసినవారు. తత్వ శాస్త్రం, అర్ధ శాస్త్రం, మానవీయ విలువలు, మానవ సంస్కృతి, నాగరికత మొదలైన భిన్న శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేశారు. తమ కాలంలో జరిగిన నూతన ఆలోచనలను, ఆవిష్కరణలను పారిశ్రామిక విప్లవాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని అనేక కోణాల్లో అధ్యయనం చేశారు. సంపద సృష్టికి కార్మికుల యొక్క శ్రమశక్తియే మూలమని గమనించారు. మానవుల శ్రమశక్తి ద్వారా సంపద సృష్టించబడు తున్నాయని, పెట్టుబడిదారీ సమాజంలో కార్మికులే అదనపు సంపద సృష్టికర్తలని నిర్ధారించారు. కార్మికులు పడుతున్న కష్టాలను చూసి వారిని దోపిడీ చేస్తున్న తీరును చూసి మార్క్స్, ఎంగెల్స్‌లు చలించిపోయారు. కార్మికుల పక్షాన కలం, గళం చేబూని విస్తృతంగా రాశారు. ప్రసంగాలు చేశారు. కార్మికుల నాయకత్వంలో ఒక గొప్ప సోషలిస్టు సమాజం ఆవిర్భ వించాలని, ఆకాంక్షించారు. పెట్టుబడిదారులు, భూస్వాములు, బానిస యజమానులు, దోపిడీదారులను నిర్ద్వందంగా ప్రకటించారు. వేల యేళ్ళ సంపద నిర్మాతలు శ్రామికులే అని నిరూపించారు. చరిత్రను పునరధ్యయనం చేశారు. ప్రకృతి పరిణామ చరిత్రను 'గతితర్క భౌతికవాదం'గా ప్రాచుర్యం పొందింది. మానవ చరిత్ర పరిణామాలను పునరధ్యయనం చేసిన విధానం, దృక్పథం 'గతితార్కిక చారిత్రక భౌతిక వాదం'గా ప్రసిద్ధి చెందింది. మార్క్స్, ఎంగెల్స్‌ల రచనలు, ప్రతిపాదన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అవి బలమైన ప్రభావం వేశాయి. కార్మిక వర్గాలు ఎక్కడికక్కడ ఉద్యమించాయి. మార్క్స్ పెట్టుబడి అనే గ్రంథాన్ని విపులంగా రాసి, పారిశ్రామిక పెట్టుబడి విధానంలో దోపిడీ జరుగుతున్న తీరును అదనపు సంపదను, అదనపు విలువను అనేక కోణాల్లో విశ్లేషించి అది కార్మికుల సృష్టియే. అవి వారికే చెందాలి అని నిర్ధారించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులంతా ఏకమై సోషలిజాన్ని నిర్మించుకోవాలి అని కోరారు. అనేక ఉద్యమాలకు నైతిక మద్దతు ప్రకటించారు. మార్క్స్, ఎంగెల్స్‌ల ప్రతిపాదనల కన్నా ముందు ప్రపంచం వేరు. ఆ తర్వాత ప్రపంచం వేరు. మార్క్స్, ఎంగెల్స్‌ల ప్రతిపాదనలతో తమ దేశ కాల పరిస్థితులకు అన్వయించుకొని రష్యాలో లెనిన్, చైనాలో మావో నాయకత్వంలో విప్లవాలు జరిగాయి. సోషలిస్టు వ్యవస్థలను స్థాపించాలని, అనేక ప్రయోగాలు చేశారు. అనేక దేశాల్లో అలా మార్క్స్, ఎంగెల్స్‌ల సిద్ధాంతాలతో విప్లవాలు జరిగాయి. కొన్నిచోట్ల ఓడిపోయారు. అనేకచోట్ల విజయం సాధించారు. అలా సోషలిస్టు ప్రపంచం ఒకటి రూపదిద్దుకుంటూ వచ్చింది. వాటికి మార్క్స్, ఎంగెల్స్ రచనలు ప్రాతిపథికగా పనిచేశాయి. వారు ఎప్పటికప్పుడు రాజకీయాల్లో, ఉద్యమాల్లో అనేక ప్రతిపాదనలు చేశారు. లెనిన్, మావో గ్రాంసీ కూడా ఇలా అనేక ప్రతిపాదనలు చేసుకొని ప్రయోగించి, నూతన ప్రభుత్వాలను ఏర్పాటు చేయుడానికి కృషి చేశారు. గ్రాంసీ ఆలోచనలు ప్రతిపాదనలుగానే మిగిలిపోయాయి. ఇంకా ఎందరో మార్క్స్, ఎంగెల్స్‌ల, కమ్యూనిస్టు మ్యానిఫెస్టో వెలుగులో ముందుకు సాగారు. విస్తారంగా రచనలు చేశారు. సమస్త శాస్త్రాల్లో మార్క్సిజం యొక్క దృక్పథాన్ని విస్తరింప జేశారు. అలాంటి వారి మౌలిక రచనలను తెలుసుకోవాల్సి ఉన్నది. సోషలిజం, కమ్యూనిజం, మార్క్స్, ఎంగెల్స్‌ల పేర్లను కమ్యూనిస్టు మ్యానిఫెస్టో, పెట్టుబడి వంటి పుస్తకాల పేర్లను చాలామంది విని ఉంటారు. మార్క్సిజం యొక్క మౌలిక గ్రంథాలను అధ్యయనం చేసినవారు చాలా తక్కువ. అందువల్ల మార్క్సిజం మౌలిక గ్రంథాలను సంక్షిప్తంగా పరిచయం చేస్తున్నాను.

**మార్క్సిస్టు మౌలిక గ్రంథాలు:**

1. కమ్యూనిస్టు మ్యానిఫెస్టో
2. జర్మన్ ఐడియాలజీ
3. యాంటీ డ్యూరింగ్
4. డైలెటిక్స్ ఆఫ్ నేచర్
5. కుటుంబం వ్యక్తిగత ఆస్తి - రాజ్యం పుట్టుక (ఇది మోర్గాన్ రాసిన పురాతన సమాజం అనే అమెరికా స్థానిక జాతుల పరిశోధనపై సమీక్షా గ్రంథం)
6. లుడ్విగ్ ఫ్యూర్‌బా-జర్మన్ తత్వశాస్త్ర పరిసమాప్తి
7. ప్యారిస్ కమ్యూన్ గుణపాఠాలు
8. క్యాపిటల్ (పెట్టుబడి-శ్రమశక్తి అదనపు విలువ-పరాయీకరణ)
9. గతితార్కిక-చారిత్రక భౌతిక వాదం (మోర్గాన్ రాసిన 'పురాతన సమాజం' పరిశోధనను ప్రాతిపదికగా చేసుకొని... ఆదిమ కమ్యూన్ వ్యవస్థ ఆ తర్వాత బానిస వ్యవస్థ ఆ తర్వాత భూస్వామ్య వ్యవస్థ ఆ తర్వాత పెట్టుబడిదారి పారిశ్రామిక వ్యవస్థ ఆ తర్వాత సోషలిస్టు వ్యవస్థ ఆ తర్వాత కమ్యూనిస్టు వ్యవస్థ అని ప్రతిపాదించే సిద్ధాంతం ఇది)
10. డార్విన్ ప్రకృతి, పరిణామాల సూత్రీకరణలను సామాజిక వ్యవస్థలకు అన్వయించడానికి చేసిన ప్రయత్నం.
11. మార్క్స్, ఏంగెల్స్‌లు పారిశ్రామిక విప్లవం విజయవంతమైన జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో తొలుత సోషలిస్టు విప్లవాలు, కార్మికవర్గ విప్లవాలు వస్తాయని రాశారు
12. ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం ఒకేసారి వస్తుందని, కాలక్రమంలో సోషలిజం కమ్యూనిజంగా పరివర్తన చెందుతుందని ప్రతిపాదించారు.

ఇవి స్థూలంగా మార్క్స్, ఏంగెల్స్‌ల మౌలిక రచనలు. వీటన్నిటి సారాంశాన్ని మార్క్సిజం అని పిలుస్తారు.

మార్క్స్, ఎంగెల్స్‌లు తత్వశాస్త్రంలో, ప్లేటో, అరిస్టాటిల్, కాంట్ హెగెల్, ఫ్యూర్‌బా, డార్విన్, మోర్గాన్ తదితర చారిత్రక పరిణామ తత్వశాస్త్రాలను బాగా అధ్యయనం చేశారు. లండన్ లైబ్రరీని వడపోశారు. ఆ తర్వాత మరెన్నో వేల గ్రంథాలు వచ్చి చేరిన తర్వాత లండన్ లైబ్రరీని వడపోసింది బి.ఆర్. అంబేద్కర్‌గారు ఒక్కరే. మార్క్స్ తత్వశాస్త్రం, తర్కశాస్త్రం రెండూ కలగలిసిపోయాయి. అది వారి గురువైన హెగెల్ నుంచి సంక్రమించింది. తత్వంలో గల తర్కాన్ని, తర్కంలో గల తత్వాన్ని విశ్లేషించడం అవసరం. చాలామంది మార్క్స్, ఎంగెల్స్‌లా నూతన పరిశోధనా అంశాల ఆకర్షణలో పడిపోయి జరిగిపోయిన లోపాల పట్ల దృష్టి సారించలేకపోయారు.


(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## దారికి అడ్డుగా ఉన్న బారికేడ్లు



హైదరాబాద్ 18 జులై ప్రజాపాలన: కరోనాను అరికట్టే దిశగా రాష్ట్రంలో లాక్ డౌన్ చేశారు. దీనితో కరోనా వ్యాప్తి తగ్గుముఖం పట్టింది. పలు ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ లు చెక్ పోస్టులు పెట్టి ప్రజలను నియంత్రించడం జరిగింది. ప్రస్తుతం లాక్ డౌన్ ఎత్తివేసిన తర్వాత అన్ని ఆఫీసులు దుకాణ సముదాయాలు పరిశ్రమలు పనిచేయడంతో రోడ్లపై వాహనాల రద్దీ పెరిగింది. కొన్ని చోట్ల బారికేడ్లను తొలగించక పోవడం వలన రద్దీ సమయాల్లో వాహన దారులకు ఇబ్బందికరంగా ఉన్నది పలువురు వాహనదారులు అనుకుంటున్నారు. 65 జాతీయ రహదారిపై పటాన్ చెరువు వద్ద బారికేడ్లు పాక్షికంగా మూసివేసిన దృశ్యం. నేషనల్ హైవే అయిన పటాన్ చెరువు పాత టోల్ గేట్ ప్రాంతంలో 5 లేన్ లకు గాను రెండులేన్ లు మూసివేయడంతో రద్దీ వేల ఇక్కడ జామ్ అవుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాల రద్దీ పెరిగి ఆలస్యం అవుతుంది. అవసరం లేని చోట దారికి అడ్డంగా పెట్టిన బారికేడ్లను తొలగించాలని సంబంధిత అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

## జడ్పీ కో-అప్షన్ సభ్యునిగా షేక్ అంజాద్ ను ప్రకటించిన - జిల్లా కలెక్టర్ రవి



జగిత్యాల, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కో-ఆప్షన్ సభ్యునిగా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన షేక్ అంజాద్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రజా పరిషత్ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేయడంతో ఒకే ఒక నామినేషన్ రావడంతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి గుగులోత్ రవి షేక్ అంజద్ ను కో-ఆప్షన్ సభ్యునిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సేవయే మా లక్ష్యం.. సేవయే మా మార్గం..

**కరోనా వ్యాధి రాకుండా ఆనందయ్య గారి మందు పంపిణీ**



మధిర, జులై 18, ప్రజాపాలన ప్రతినిధి: మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర పట్టణం లో స్థానిక శ్రీ విఘ్నేశ్వర దేవాలయం మెయిన్ రోడ్డు నందు కరోనా వ్యాధి రాకుండా నెల్లూరు ఆనందయ్య గారి మందు ఈరోజు ముఖ్య అతిధి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిత్తారు నాగేశ్వరావు గారు, చేతుల మీదుగా పంపిణీ జరిగినది. ఆనందయ్య గారి మందు కు ఆర్థిక సహకారం అందించినవారు వాసవి ట్రస్ట్, సెక్రటరీ ఖమ్మం రాయపూడి రమేష్ ఈ కార్యక్రమం పల్లపోతు ప్రసాద్ రావు, అధ్యక్షతన నిర్వహించినారు , ఈ కార్యక్రమంలోమిరియాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, షేక్ జహంగీర్, బసవరాజు వాసుదేవరావు కోమటి సుధాకర్ డోకుపర్తి సత్యం బాబు,కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు కృష్ణ దాచేపల్లి ముత్యాలు గారు, దాచేపల్లి రాము, దొడ్డా మురళి, కోన ఈశ్వర్ దోసపాటి సోమేశ్వరరావు, దూపుకుంట్ల లక్ష్మీనారాయణ, దొడ్డ నాగేశ్వరరావు,య్యాసాల శ్యాము పాల్గొన్నా రు.

## ఎన్.ఎస్.వి విద్యార్థులకు కార్పొరేట్ కొలువులు



జగిత్యాల, జూలై 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల స్థానిక ఎన్.ఎస్.వి డిగ్రీ కళాశాలలో బీ.ఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సకినాల నీలిమ ముగల భార్గవి గుగ్గిళ్ల నందినిలు బహుళ జాతీయ సాఫ్ట్వేర్ రంగ సంస్థలు టిసిఎస్ విప్రో ఇన్ఫోసిస్ లలో ఒకేసారి మూడు ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్వేర్ కంపెనీలలో ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల విద్యసంస్థలు అధినేత స్వర్గీయ నవీన్ రెడ్డి ఆశయ సాధనలో తన ఆలోచనలకు అనుగుణంగా ప్రత్యేక టాస్క్ శిక్షణ అర్థమెటిక్ రీజనింగ్ లాంటి ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా విద్యార్థులు ఉద్యోగాలు సాధించరని జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నవీన్ రెడ్డి స్థాపించిన విద్యాసంస్థలు ఎప్పటికీ ఇలాగానే కోనసాగాలని భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు సాధిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని అధ్యాపక బృందం ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులను ఉన్నత విద్య వైపు ఉద్యోగ సాధనకు కృషి చేయాలని జిల్లాకు మంచిపేరు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డీన్ గోపు మునిందర్ రెడ్డి డిగ్రీ కళాశాల డైరెక్టర్ కడారి మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ చిటికెల శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండా శ్రీనివాస్ వడ్డేపల్లి మహేందర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శంకరయ్య అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్

జగిత్యాల, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో కంటి సమస్యలతో బాధపడుతున్న నియోజకవర్గానికి చెందిన 36 మంది నిరుపేదలకు (ఆపి) రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ నేత్ర వైద్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత నేత్ర వైద్య చికిత్సలను చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రాము నాయకులు సమిండ్ల శ్రీనివాస్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కలిసిన గుడాల రాజేష్ గౌడ్



జగిత్యాల, జులై 18 (ప్రజాపాలన ప్రతినిధి): ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త గుడాల రాజేష్ గౌడ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాన్ గౌడ్ ను ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రాంతంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాజేష్ గౌడ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ గొడిసెల రాజేశం గౌడ్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభాస్ తో ఇన్సెప్షన్ లాంటిదే తీయాలేమో!



డార్లింగ్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. అతడి కోసం ఒక్కో సినిమాకి వందల కోట్ల పెట్టుబడులు వెదజల్లేందుకు నిర్మాతలు ఆసక్తిగా ఉన్నారు. ప్రస్తుతం చిత్రీకరణలో ఉన్న వాటిలో నువ్వా నేనా? అంటూ ఒకదానిని మించి ఒకటి సెట్స్ పై ఉన్నాయి. ప్రస్తుతం రాధేశ్యామ్ రిలీజ్ కి రెడీ కావాల్సి ఉంది. ఓం రౌత్- ఆదిపురుష్ 3డి.. ప్రశాంత్ నీల్- సలార్ చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఇవన్నీ పూర్తయి రిలీజ్ చేసేందుకు చాలా సమయం పడుతుంది. వీటితో పాటు నాగ్ అశ్విన్ తో సైన్స్ ఫిక్షన్ మూవీ చేసేందుకు ఏడాది పైగానే పడుతుందని అంచనా ఉంది. ఆ సినిమా ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఇంత భారీ షెడ్యూల్ నడుమ ప్రభాస్ అటు బాలీవుడ్ లో స్థిరపడేందుకు ప్రయత్నిస్తున్నారని కథనాలొస్తున్నాయి. వార్ ఫేం సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఓ భారీ పాన్ ఇండియా చిత్రానికి ప్రభాస్ సంతకం చేశారని గుసగుసలు వేడెక్కిస్తున్నాయి. అలాగే యష్ రాజ్ ఫిలింస్ ధూమ్ 4 కోసం ప్రభాస్ ని సంప్రదించిందని కూడా కథనాలొచ్చాయి. ఇంత భారీ షెడ్యూళ్ల నడుమ ప్రభాస్ తిరిగి టాలీవుడ్ ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని ఇక్కడ దర్శకులకు ఓకే చెబుతారా? అంటూ చర్చ వేడెక్కిస్తోంది. అయితే ప్రభాస్ తో ఉన్న సత్సంబంధాల దృష్ట్యా హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బృందం ఓ సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి త్రివిక్రమ్ దర్శకత్వం వహించే అవకాశం ఉంది. అయితే ఈ మూవీకి ప్రభాస్ సంతకం చేయాలంటే తదుపరి క్యూలైన్ లో ఉన్న నాలుగు చిత్రాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ పూర్తయ్యేందుకు రెండేళ్లు పైగానే పడుతుందని అంచనా. ఆ తర్వాతే హారిక సంస్థతో సినిమా చేసే వీలుంటుంది. ఒకవేళ ప్రభాస్ తో సినిమా చేసినా కానీ అది యూనివర్శల్ కాన్సెప్ట్ అయ్యుండాలి. అతడి పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని మాయావి ఓ డిఫరెంట్ నేరేషన్ తో ఇన్సెప్షన్ లాంటి సినిమా తీయాల్సి ఉంటుందేమో! అన్న గుసగుసలు స్ప్రెడ్ అవుతున్నాయి.

## 500 మందిలో వెనుక అప్పుడు.. సోలోగా పక్కనే ఇప్పుడు



సినిమా పరిశ్రమలో కష్టపడి పని చేసే వారికి ఏదో ఒక సందర్భంలో ఫలితం దక్కుతుంది. కొందరు గుర్తింపు దక్కించుకుని ఒక స్థాయికి చేరుకుంటే మరి కొందరు అదృష్టం తోడైతే స్టార్ లుగా సూపర్ స్టార్ లుగా కూడా మారిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఒక సాదా సీదా డాన్సర్ గా సినీ కెరీర్ ను ఆరంభించాడు. స్టేజ్ షో లు ఇస్తూ కెరీర్ ఆరంభంలో అత్యంత దుర్భేధ్యమైన పరిస్థితులను అనుభవించాడు. అలాంటి జానీ మాస్టర్ ఇప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ హ్యాపెనింగ్ డాన్స్ మాస్టర్ గా పేరు దక్కించుకున్నాడు. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా ఈయన స్టెప్పులు ఇతర భాషల్లో కూడా పాపులర్ అవుతున్నాయి. అలాంటి జానీ మాస్టర్ ప్రస్తుతం తన అభిమాన హీరో రామ్ చరణ్ చేయబోతున్న ప్రతిష్టాత్మక మూవీ లో భాగస్వామ్యం కాబోతున్నాడు. ఆవిషయాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ జానీ మాస్టర్ ఎమోషనల్ అయ్యాడు. శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా దిల్ రాజు నిర్మించబోతున్న సినిమా లోని పాటలకు జానీ మాస్టర్ కొరియోగ్రఫర్ గా వర్క్ చేయబోతున్నాడు. ఆ విషయం అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. దర్శకుడు శంకర్ తో ఇటీవలే జానీ మాస్టర్ చర్చలు జరిపాడు. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో భాగంగా దర్శకుడు శంకర్ ను జానీ మాస్టర్ కలిశాడు. ఆ సందర్భంగా తీసుకున్న ఫొటోను షేర్ చేశాడు. దాంతో పాటు స్టేజ్ షో లు ఇచ్చే సమయంలో ముక్కాల పాట కు డాన్స్ వేయడం మొదలుకుని బాయ్స్ సినిమా లో 500 మంది డాన్సర్స్ లో వెనుక నిలబడ్డ నేను ఆ సమయంలోనే శంకర్ సర్ అంటే చాలా ఇష్టపడేవాడిని. అలాంటి శంకర్ సర్ మూవీ కి సోలో కొరియోగ్రాఫర్ గా అవకాశం దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అంటూ ఆయన పక్కన నిల్చున ఫొటోను ఇలా షేర్ చేశాడు. ఒకప్పుడు ఆయన తెరకెక్కించిన సినిమాలో 500 మంది డాన్సర్స్ లో ఒక డాన్సర్ గా నిలిచిన జానీ మాస్టర్ ఇప్పుడు రామ్ చరణ్ నమ్మకం పెట్టుకుని శంకర్ సినిమా కు సోలో కొరియోగ్రాఫర్ గా ఎంపిక అయ్యాడు. కష్టపడితే కెరీర్ లో మంచి పొజీషన్ కు వెళ్లవచ్చు అనేందుకు జానీ మాస్టర్ చక్కని నిదర్శనం అంటూ ఆయన అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రామ్ చరణ్ ప్రస్తుతం చేస్తున్న ఆర్ ఆర్ ఆర్ సినిమా షూటింగ్ పూర్తి అయిన వెంటనే శంకర్ మూవీ లో జాయిన్ అవ్వబోతున్నాడు. ఆగస్టు లేదా సెప్టెంబర్ లో సినిమా ను పట్టాలెక్కించి వచ్చే ఏడాది వరకు పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా లో హీరోయిన్ ఎవరు అనే విషయం లో ఇంకా స్పష్టత రాలేదు. ఇక ఈ సినిమా కు ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్ర మాటలను అందిస్తున్నాడు.

## వెబ్ సిరీస్ గా హనుమ కథ .. హీరో ఎవరనేది సస్పెన్స్!

నిన్నమొన్నటి వరకూ ఒకటి రెండు వెబ్ సిరీస్ ల పేర్లే వినిపించేవి. స్టార్ ప్రొడ్యూసర్లు .. డైరెక్టర్లు .. హీరోలు .. హీరోయిన్లు ఆ దిశగా అడుగులు వేయడంతో వెబ్ సిరీస్ ల రూపు రేఖలు మారిపోయాయి. ఇప్పుడు ఎక్కడ చూసినా వెబ్ సిరీస్ ల గురించే మాట్లాడుకుంటున్నారు. చాలా వెబ్ సిరీస్ లు వెయిటింగులో ఉండగా అంతకన్నా ఎక్కువ సెట్స్ పై ఉండటం విశేషం. యూత్ ఎక్కువగా వెబ్ సిరీస్ ల వైపు మొగ్గుచూపుతోంది. దాంతో సాధ్యమైనంత వరకూ సినిమా క్వాలిటీతోనే వెబ్ సిరీస్ లు రూపొందుతున్నాయి. కొత్త ప్రయోగాలతో వాళ్లని మరింతగా ఆకట్టుకుంటున్నాయి. ఇక పౌరాణికాలు కూడా వెబ్ సిరీస్ లు గా పకరించనున్నాయి. ఆ దిశగా కొంతమంది ఇప్పటికే తమ ప్రయత్నాలను ప్రారంభించారు. అలాంటి ప్రయత్నంలోనే తాను కూడా ఉన్నానని ప్రముఖ సినిమాటో గ్రాఫర్ ఎస్.గోపాల్ రెడ్డి చెప్పారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ .. "నేను ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు దాటిపోయింది. నేను పూర్ స్టూడెంట్ గా ఉండేవాడిని. అప్పట్లో నాన్న సినిమా ఫీల్డ్ లోనే ఉండేవారు. ఆయనకి చాలామందితో మంచి పరిచయాలు ఉండేవి. సి. నాగేశ్వరరావు అనే కెమెరామెన్ దగ్గర నన్ను పెట్టారు. అలా ఇండస్ట్రీలో నా కెరియర్ మొదలైంది. ఒకసారి కెమెరామెన్ స్వామిగారు నాకు తారసపడి నాతో మాట్లాడారు. మా నాన్నగారి పట్ల గల కృతజ్ఞతా భావంతో నన్ను అసిస్టెంట్ గా తీసుకున్నారు. అలా అసిస్టెంట్ కెమెరామెన్ గా నేను కృష్ణగారి సినిమా 'అగ్నిపరీక్ష' కు పనిచేశాను. అక్కడి నుంచి ఇక వరుస సినిమాలకు పనిచేస్తూ వెళ్లాను. స్వామిగారు నన్ను ఎంతో ప్రేమగా చూసుకునేవారు. నిజమైన గురువు అనే మాటకి ఆయనే నిదర్శనం. ఆయన దగ్గర నుంచి నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. సినిమాటోగ్రఫర్ గా నా తొలి సినిమా 'సంసార బంధం'. అక్కడి నుంచి ఇక ఆ దార్లోనే నా ప్రయాణం సాగుతూ వచ్చింది. కరోనా కారణంగా కొంతకాలం నుంచి మాత్రం ఇంటిపట్టునే ఉన్నాను. ఈ సమయంలో వెబ్ సిరీస్ కోసమని రెండు సబ్జెక్టులు రెడీ చేసుకున్నాను. వాటిలో ఒకటి ఆంజనేయస్వామిపై ఉంటుంది. హనుమంతుడి జీవిత చరిత్రను రెండు సీజన్లుగా చెప్పాలని అనుకుంటున్నాను. హనుమంతుడి జీవితానికి సంబంధించి ఇంతవరకూ ఎవరూ చెప్పని విషయాల నుంచి ఈ వెబ్ సిరీస్ మొదలవుతుంది. రాముడు



నిర్యాణం చెందిన తరువాత లవకుశులు రాజ్యం ఏలారు. అప్పుడు హనుమంతుడి పాత్ర ఏమిటనేది చూపించాలని అనుకుంటున్నాను. తప్పకుండా ఇది కొత్తగా ఉంటుందని నేను భావిస్తున్నాను. నిజానికి లవకుశుల పరిపాలన ఎలా ఉండేది? ఆ కాలంలో హనుమంతుడు ఏం చేశాడు? అనే విషయాలు చాలామందికి తెలియదు. ఇంతవరకూ ఆ వైపు నుంచి ఎవరూ చూపించే ప్రయత్నం కూడా చేయలేదు. కొత్తగా .. మరింత ఇంట్రెస్టింగా ఉండాలనే ఉద్దేశంతో కథను అక్కడి నుంచి చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. ఇంతవరకూ ఎవరూ చెప్పని విషయం కావడంతో మంచి ప్రయత్నం అవుతుందనే అనుకుంటున్నాను. భారీ ఖర్చుతోనే ఈ వెబ్ సిరీస్ నిర్మితమవుతుంది. ఇపుడున్న నటుల్లో హనుమంతుడి పాత్రకు ఎవరు సరిగ్గా సరిపోతానేది నా మనసులో ఉంది .. సమయం వచ్చినప్పుడు చెబుతాను" అని అన్నారు.

## అథ్లెట్ ని పెళ్లాడుతున్న ఉపాసన సోదరి



అపోలో ఫౌండేషన్ వీసీ.. ఎంటర్ ప్రెన్యూర్ ఉపాసన కామినేని టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ ని ప్రేమించి పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉపసనా కామినేని చెల్లెలు అనుష్పాల కామినేని తన ప్రేమ వివాహానికి సంబంధించిన కబురును అందించారు. ఆమె అథ్లెట్ అర్మాన్ ఇబ్రహీంతో ప్రేమలో ఉంది. ఈ జంట నిశ్చితార్థం పూర్తయింది. అనుష్పాల స్వయంగా ఈ విషయాన్ని ఇన్ స్టాలో వెల్లడించారు. అర్మాన్ తో తన ప్రేమ చిహ్నాన్ని ట్యాగ్ చేస్తూ అనుష్పాల సోషల్ మీడియాల్లో ఫోటోని షేర్ చేశారు. ఈ జంట వివాహం అధికారికుంగా తెలిసినదే గనుక కుటుంబీకులు సహా స్నేహితులు ఈ ఫోటోకి స్పందించి ఈమోజీలతో శుభాకాంక్షలు తెలిపారు. ఉపాసన తన సోదరిని అభినందించారు. అనుష్పాలా రాజ కుటుంబీకురాలు. దోమకొండ కోటకు చెందిన కామినేని ఉమాపతి రావు మనవరాలు. శోభన కామినేని- అనీల్ కామినేని కుమార్తె. అపోలో గ్రూప్ చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి మనవరాలు. అనుష్పాల పోస్ట్ కి స్పందించిన వారిలో లక్ష్మి మంచు- రకుల్ ప్రీత్ సింగ్- శ్రియ భూపాల్ - దియా భూపాల్ - అల్లు స్నేహ రెడ్డి ఉన్నారు. వీరంతా ఉపాసన సోదరికి అభినందనలు తెలిపారు. ప్రముఖ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ జోసెఫ్ రాధిక్ ఈ హై ప్రొఫైల్ వివాహాన్ని కూడా కవర్ చేసే అవకాశం ఉంది. అనుష్పాల- అర్మాన్ వివాహం గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జోసఫ్ రాధిక్ ఇంతకుముందు నాగచైతన్య- సమంత వివాహానికి ఫోటోగ్రఫీ అందించిన సంగతి తెలిసిందే. పలు బాలీవుడ్ సెలబ్రిటీ వెడ్డింగ్స్ కి ఆయన ఫోటోగ్రఫీ వర్క్ చేశారు.

## మహేష్ జోరు.. బర్త్ డే సర్ప్రైజ్ ఖాయమేనా?




సూపర్ స్టార్ మహేష్ బాబు సర్కారు వారి పాట చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో స్పీడ్ గా జరుగుతోంది. దుబాయి షెడ్యూల్ ముగించుకుని వచ్చిన తర్వాత వెంటనే రామోజీ ఫిల్మ్ సిటీలో రెండవ షెడ్యూల్ కు ప్లాన్ చేశారు. షూటింగ్ ఒకటి రెండు రోజులు జరిగిన వెంటనే కరోనా సెకండ్ వేవ్ కారణంగా నిలిపి వేసినట్లుగా తెలుస్తోంది. మహేష్ బాబు సెకండ్ షెడ్యూల్ లో ఎట్టకేలకు జాయిన్ అయ్యాడు. ఫిల్మ్ సిటీలో వేసిన భారీ బ్యాంక్ సెట్టింగ్ లో మహేష్ బాబుతో పాటు కీలక నటీ నటులు మరియు జూనియర్ ఆర్టిస్టులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. బ్యాంకు లోపల సన్నివేశాలతో పాటు బ్యాంక్ బయట సన్నివేశాలను కూడా చేస్తున్నారట. అతి త్వరలోనే కీర్తి సురేష్ కూడా షూటింగ్ లో జాయిన్ అవ్వబోతుందనే వార్తలు వస్తున్నాయి. కీర్తి సురేష్ కు సంబంధించిన క్లారిటీ ఒకటి రెండు రోజుల్లో వచ్చే అవకాశం ఉంది. ఇక మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమా చిత్రీకరణ కు మరీ ఎక్కువ సమయం తీసుకోవద్దని భావిస్తున్నారు. గత ఏడాది ప్రారంభం అవ్వాల్సిన సినిమా కాస్త కరోనా వల్ల ఆలస్యం అయ్యింది. కనుక ఇప్పుడు సాధ్యం అయినంత త్వరగా సినిమాను ముగించాలనే నిర్ణయానికి వచ్చారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం సెప్టెంబర్ వరకు షూటింగ్ ను ముగించాలని మహేష్ బాబు భావిస్తున్నాడు. మహేష్ బాబు జోరుగా షూటింగ్ లో పాల్గొంటున్న నేపథ్యంలో ఆయన బర్త్ డే అయిన ఆగస్టు 9 కి టీజర్ లేదా పోస్టర్ రావడం పక్కా అన్నట్లుగా అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంతో ఉన్నారు. మహేష్ బాబు సర్కారు వారి పాట ప్రీ లుక్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కాస్త గడ్డం మెడ పైన రూపాయి కాయిన్ ఇంకా కాస్త పెద్ద జుట్టు ఇలా ప్రతి విషయాన్ని ఇప్పటికే మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. కనుక సినిమా సర్ ప్రైజ్ ఖాయం అంటూ మహేష్ బాబు అభిమానులు వెయిట్ చేస్తున్నారు. సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని భావిస్తున్నారు. కనుక ఇంత సమయం ఉండగానే టీజర్ ను విడుదల చేయడం అనుమానమే అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. టీజర్ రాకున్నా ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం పక్కగా వస్తుంది. ఒక వేళ ఫస్ట్ లుక్ పోస్టర్ రాకుంటే దర్శకుడు పరశురామ్ ను మహేష్ అభిమానులు వేసుకోవడం ఖాయం. అందుకే ఫస్ట్ లుక్ కోసం ఇప్పటికే ఫొటో షూట్ ను కూడా ప్లాన్ చేశారని సమాచారం అందుతోంది. మొత్తానికి సర్కారు వారి పాట సినిమా షూటింగ్ బ్యాంక్ సెట్టింగ్ లో జెట్ స్పీడ్ తో దర్శకుడు పరశురామ్ చేస్తున్నాడు. ఇక సర్కారు వారి పాట కు గుమ్మడి కాయ కొట్టడమే ఆలస్యం వెంటనే త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమాను చేసేందుకు మహేష్ బాబు రెడీ అవ్వబోతున్నాడు. ఈ సినిమా ఫస్ట్ లుక్ లేదా టైటిల్ ను మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా అనౌన్స్ చేసే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989